

చుక్కనీరు లేక ఎండిపోయిన వ్యవసాయ బావి

దేవుడిపైనే భారం...



భైరాగునికి బోనాలు తీసుకెళ్తున్న కురవపల్లె యువకులు (ఫైల్)

- కప్పదేవర్లు.. భైరాగునికి బోనాలు..
- జాడలేని రుతుపవనాలు
- మండుతున్న ఎండలు
- వర్షం కోసం రైతుల ఎదురుచూపు

(రాయచోటి-ఆంధ్రజ్యోతి): గంపెడాశతో ఖరీఫ్ సీజన్‌కు (ఏరువాక) వ్యవసాయ సాగుకు సిద్ధమయ్యే రైతుకు.. ఈసారీ రుతుపవనాలు గట్టిగా దెబ్బకొట్టాయి. ఖరీఫ్ సీజన్ అదును దాటిపోతున్నా.. సరైన వర్షాలు పడలేదు. ఎండా కాలాన్ని తలపించేలా రోజూ ఎండలు మండిపోతున్నాయి. దీంతో పొలాలు దుక్కులు చేసి... విత్తనాలు సిద్ధం చేసుకుని వాన కోసం రోజూ ఆకాశం వైపు ఆశతో ఎదురు చూసిన రైతన్న.. వాన చుక్క పడే దారి లేదని.. రుతుపవనాలపైన ఆశలు వదిలేశాడు. రుతుపవనాలను నమ్ముకుంటే.. ఈసారీ పొలాలు బీళ్లు పెట్టుకోవాల్సిందే.. పొలాలు సాగు చేయడానికి.. విత్తనాల కోసం చేసిన ఖర్చులు.. ఇప్పటికే వ్యవసాయం కోసం చేసిన అప్పుల ఖాతాలోకి చేరతాయని భయపడ్డాడు. అందుకే జిల్లాలోని రైతులు ఇప్పుడు దేవుడిపైన భారం వేశారు. ఎలాగైనా వానదేవుడి కరుణా కటాక్షం పొందాలని.. కప్పదేవర్లు చేయడం.. భైరాగునికి బోనాలు సమర్పిస్తున్నారు. ఆదివారం రాయచోటి ప్రాంతంలో పలు గ్రామాలలో రైతులు కప్పదేవర్లు, భైరాగునికి బోనాలు, స్థానికంగా ఉండే.. దేవుళ్లకు బోనాలు, పూజలు చేశారు. రుతుపవనాలలో కరగని వానదేవుడు.. రైతుల ఈ బోనాలు, పూజలకైనా కరుగుతా డేమో చూడాల్సిందే..

జిల్లాలో అనాదిగా..

సకాలంలో వానలు కురవకపోతే.. రైతులు కప్పలకు పెళ్లిళ్లు. దేవరలు.. భైరాగునికి బోనాలు, స్థానికంగా ఉండే.. గంగమ్మ, సప్పలమ్మ, నడివీధి గంగమ్మ, అంకాలమ్మ వంటి ఊరి దేవతలకు పూజలు చేయడం ఆనవాయితీ. వందల ఏళ్లుగా ఇదే తంతు జరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం సంబేపల్లె మండలం దుద్యాల గ్రామం పెద్దజంగంపల్లెలో ప్రజలు కప్పదేవరను నిర్వహించారు. సజ్జలు, రాగులు, వరి విత్తనాలను దంచేందుకు ఉపయోగించే రోకలికి వేపాకు కట్టి..వాటిపైన వ్యవసాయ బావిలోని కప్పలను తెచ్చి కట్టారు. కప్పలకు పసుపు, కుంకుమతో పూజ చేసి అగరువత్తులు వెలిగించారు. ఊరిలోని 15 సంవత్సరాల లోపు మగపిల్లలు వాటిని వీధుల్లో తిప్పుతూ ప్రతి ఇంటి నుంచి పసుపు, కుంకుమతో పాటు ఒక బిందెడు నీళ్లు వీధిలో పారబోసి.. పిల్లలు, పెద్దలు అందరూ సందడిగా.. నోరు బాదుకుంటూ.. శబ్దం చేస్తూ.. వర్షాలు కురవాలి, వాన దేవుడా అంటూ..పూజలు చేశారు.

చిన్నమండెం మండలం దేవగుడిపల్లె గ్రామం కురవపల్లెలో ఆదివారం గ్రామస్థులు పానకపందేరం చేపట్టి.. భైరాగునికి, సప్పలమ్మకు బోనాలు పట్టారు. సకాలంలో వానలు కురవని ప్రతి ఏడాది సప్పలమ్మకు, భైరాగునికి పెళ్లి కాని యువకులు బోనాలు



కప్పదేవర చేస్తున్న పెద్దజంగంపల్లె ప్రజలు (ఫైల్)

సమర్పించడం వందల ఏళ్లుగా వస్తున్న ఆచారం. శనివారం రాత్రి చన్నీటి స్నానం చేసిన యువకులు తొలుత గ్రామ ఇలవేల్పు పెద్దయ్య స్వామికి పూజలు చేశారు. అనంతరం సంప్రదాయ పద్ధతుల్లో డప్పు, మంగళ వాయిద్యాల నడుమ పానకాలు చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఆదివారం ఉదయం ఊరిలోని ప్రతి ఇంటి వద్ద నుంచి బియ్యం, కందిబేడలు, బెల్లం సేకరించి.. బోనాలు చేసి.. సంప్రదాయ వాయిద్యాల నడుమ.. పెళ్లి కాని యువకులు బోనాలు ఎత్తుకుని వెళ్లి సప్పలమ్మకు, భైరాగుట్టకు వెళ్లి బోనాలు సమర్పించారు. గొర్రె, పొట్టేలును బలి ఇచ్చారు. తమ పూర్వీకుల నుంచి వానలు పడని ప్రతి ఏడాది ఇలాగే బోనాలు చేస్తున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. ఇవి చేస్తే.. వానలు పడతాయని చిన్న ఆశ.. నమ్మకంతో.. కప్పదేవర, భైరాగునికి బోనాలు సమర్పించారు.

చుక్కనీళ్లు లేక ఎండిపోయిన బావులు

చిన్నమండెం దేవగుడిపల్లె కురవపల్లెలో సుమారు 70కి పైగా కుటుంబాలు నివశిస్తున్నాయి. అందరికీ వ్యవసాయమే జీవనాధారం. పల్లెలోని ప్రతి కుటుంబానికి వ్యవసాయ భూములు ఉన్నాయి. గతంలో ఖరీఫ్‌లో ప్రతి రైతు వేరుశనగ సాగు చేసేవాళ్లు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా సరైన వానలు లేక.. వేరుశనగ సాగు క్రమక్రమంగా తగ్గుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో పల్లెలోని రైతులు వేరుశనగకు ప్రత్యామ్నాయంగా మామిడి తోటలు వేశారు. దోస, కర్బూజ సాగు చేశారు. ఇంకా కొందరు కూరగాయలు సాగు చేశారు. అయితే ఈ ఏడాది అనుకున్న మేర వర్షాలు కురవలేదు. మే నెలలో కొద్దిపాటి వానలు పడడంతో కొందరు రైతులు వేరుశనగను సాగు చేయడానికి దుక్కులు చేసి, విత్తనకాయలు సిద్ధం చేశారు. తీరా ఏరువాక వచ్చే సమయానికి వానలు పడలేదు. ఓవైపు అదును దాటిపోతోంది. మరోవైపు వానలు పడడం లేదు. పల్లెకు సమీపంలో ఉన్న కుంటల్లో చుక్క నీళ్లు లేవు. బావులు పూర్తిగా అడుగంటిపోయాయి. ఈ నేపథ్యంలో ఎన్నో ఏళ్లుగా ఆచారంగా వస్తున్న పానక పందేరం చేశారు.

ఎన్నో ఏళ్లుగా పానకపందేరం చేస్తున్నారు



నాకు ఊహ వచ్చినప్పటి నుంచి సరైన వానలు పడకపోతే.. ఊర్లోని అందరూ కలిసి... పానకపందేరం చేసేవాళ్లు. సప్పలమ్మకు, భైరానిగుట్ట మీద ఉన్న భైరా దేవునికి బోనాలు పట్టేవాళ్లు. గొర్రె, పొట్టేలును బలి ఇచ్చేవాళ్లు. మా కాలంలో కొంచెం బాగానే వానలు పడేవి. బావులు, కుంటల్లోనూ నీళ్లు ఉండేవి.. వానలు పడని సంవత్సరం పానకపందేరం చేసేవాళ్లు.. గత కొన్ని సంవత్సరాలుగా.. ప్రతి ఏటా పానక పందేరం చేయాల్సి వస్తోంది.

- గౌనిపల్లె వెంకటరెడ్డెన్న, కురవపల్లె

ఆగస్టు నెలాఖరుకు పూర్తి చేయండి

- సబ్ కలెక్టర్ మేఘస్వరూప్



బీఎల్‌వోలకు సూచనలిస్తున్న సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్

మదనపల్లె టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె నియోజకవర్గంలో ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియ ఆగస్టు నెలాఖరుకు పూర్తి చేయాలని సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ బీఎల్‌వోలను ఆదేశించారు. గురువారం స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో 256 మంది బీఎల్‌వోలకు శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి బీఎల్‌వో వారి పరిధిలోని పోలింగ్ బూత్ స్థాయిలో 800 మంది ఓటర్లు, ఓటరు నివసించే ప్రాంతానికి రెండు కిలోమీటర్ల దూరం లోపలే పోలింగ్ బూత్ ఉండేలా చూసుకోవాలన్నారు. 18 ఏళ్లు దాటిన వారిని కొత్త ఓటర్లుగా నమోదు, మృతి చెందిన వారి పేర్లు జాబితా నుంచి తొలగించాలన్నారు. ఆగస్టు నెలాఖరుకు ప్రత్యేక ఓటరు జాబితా రూపొందించే దిశగా క్లెయిమ్స్ తీసుకుని, సంబంధించిన ఫారాలు పూర్తి చేసి బీఎల్‌వోలు విధులు నిర్వహించాలన్నారు. ఓటరు జాబితా తయారీలో బీఎల్‌వోలదే ప్రధాన పాత్ర అన్నారు. కార్యక్రమంలో ఎపిక్ డీటీ రాఘవేంద్ర, బీఎల్‌వోలు పాల్గొన్నారు

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

- డీఈవో సుబ్రహ్మణ్యం



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో సుబ్రహ్మణ్యం

సుండుపల్లె, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్య తెలిపారు. గురువారం మండలంలోని వెంగమరాజుగారిపల్లె, గుల్లవాండ్లపల్లె, సుండుపల్లె ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్యను అందించాలని ఆదేశించారు. అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ప్రభుత్వం సన్నబియ్యం ప్రభుత్వ బడులకు సరఫరా చేస్తోందని, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. విద్యార్థినీ, విద్యార్థులు క్రమం తప్పకుండా ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించుకుని ప్రభుత్వ బడుల ప్రాధాన్యతను తెలియజేయాలని సూచించారు. అనంతరం ఆ పాఠశాలల్లో రికార్డులు తనిఖీ చేసి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు వెంకటేశ్‌నాయక్, రవీంద్రనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఆ భూములను స్వాధీనం చేసుకోండి

- ఎంపీడీవో, తహసీల్దార్‌లు ఆసుపత్రులను పర్యవేక్షించాలి
- కలెక్టర్ చామకూరి శ్రీధర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చామకూరి

కురబలకోట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన పట్టాలు మరొకరి పేరుతో ఉంటే వాటిని రద్దు చేసి ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ తహసీల్దార్ ధనంజయులును ఆదేశించారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చెత్తసంపద కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన రెవెన్యూ అధికారి పలు గ్రామాల్లో ఇష్టానుసారంగా భూముల పట్టాలను మార్చారని, దీనిపై పలుమార్లు ఆంధ్రజ్యోతిలో కథనాలు ప్రచురితమయ్యాయని వీటిపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని కొందరు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కలెక్టర్ దీనిపై చర్యలు తీసుకుంటామని, అలాగే మంజూరు చేసిన పట్టాలను రద్దు చేస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఎంపీడీవో, తహసీల్దార్‌లు 15 రోజులకు ఒకసారి ఆసుపత్రులను పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఇళ్ల నుంచి చెత్తను సేకరించి ఆ చెత్తను కేంద్రానికి తరలించి ఎరువులుగా మార్చి ఆదాయం పొందాలన్నారు. అంగళ్లు, కురబలకోట గ్రామాలలో ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా వివరాలు సేకరించగా 85 శాతం రెస్పాన్స్ బాగా వచ్చిందన్నారు. మిగిలిన గ్రామాలలో ఎందుకు రావడం లేదని ఎంపీడీవో గంగయ్యను అడగగా గ్రీన్ అంబాసిడర్ల కొరత, గ్రామాలకు 3 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో వెనుకబడ్డామని తెలిపారు. ఆ సమస్యలను అధిగమించి లక్ష్యాలను సాధించాలని, తడి, పొడి చెత్తను వేరు చేసేందుకు రోడ్డుపై వేశారని వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐ శేషాద్రి, వైద్యాధికారి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

అటల్ ల్యాబ్‌ల బలోపేతమే లక్ష్యం

- జిల్లా నుంచి ఆరుగురికి రాష్ట్ర స్థాయిలో శిక్షణ



విజయవాడలో శిక్షణా కార్యక్రమానికి హాజరైన జిల్లా రిసోర్స్ పర్సన్లు

రాయచోటిటౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా స్థాపించబడిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను సమర్థవంతంగా నిర్వహించడానికి రిసోర్స్ పర్సన్‌లకు రాష్ట్ర స్థాయిలో వర్క్‌షాప్ జరుగుతోంది. విజయవాడలోని మేరీస్ స్టెల్లా కళాశాలలో ఈనెల 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. జిల్లా నుంచి జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబులేరెడ్డి, అటల్ జిల్లా రిసోర్స్ పర్సన్లు సెట్టెం ఆంజనేయులు, షర్ఫుద్దీన్, వెంకటేశ్వర్లు, హేమంత్‌కుమార్, మనోహర్‌లు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. డిజైన్ థింకింగ్, ఏఐ టూల్స్, ఎలక్ట్రానిక్స్, సోలార్ పవర్ రోబోటిక్స్, కోడింగ్, అటల్ డాష్ బోర్డు తదితర అంశాలపై వీరికి శిక్షణ ఇస్తున్నారు. శిక్షణానంతరం వీరు వారి అటల్ ల్యాబ్‌ల్లో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి తోడ్పడడంతో పాటు ఒక్కొక్కరు మరో నాలుగు పాఠశాలలకు మార్గదర్శకత్వం వహించనున్నారు.

ఎక్సైజ్ సీజ్డ్ వాహనాల వేలం

- ఎక్సైజ్ శాఖకు రూ.8.77 లక్షల ఆదాయం



ఎక్సైజ్ సీజ్డ్ వాహనాలను వేలం వేస్తున్న దృశ్యం

మదనపల్లె టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వేలం ద్వారా రూ.8.77 లక్షల ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్ తెలిపారు. గురువారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్ వద్ద ఈఎస్ ఆధ్వర్యంలో సీజ్డ్ వాహనాలను బహిరంగ వేలం వేశారు. వీటిలో 67 ద్విచక్ర వాహనాలకు వేలం నిర్వహించగా 48 మంది పాల్గొన్నారు. రూ.8,77,200కు వేలం పాడి పలువురు వాహనాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఈఎస్ మాట్లాడుతూ ఈ ధరకు అదనంగా 19.5 శాతం జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ భీమలింగ, ఎస్ఐ జబీవుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

మదనపల్లె వెలుగు ఏపీఎం సస్పెన్షన్

మదనపల్లె టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె వెలుగు ఏపీఎం సుబ్రహ్మణ్యంను సస్పెండ్ చేస్తూ డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం డీఆర్‌డీఏ పీడీ మాట్లాడుతూ మదనపల్లె ఏపీఎంగా పని చేస్తున్న సుబ్రహ్మణ్యం మహిళా సంఘాల నుంచి బయోమెట్రిక్ తీసుకోకుండా గ్రామ సమాఖ్యలకు రూ.75 లక్షల సీఐఎఫ్ నిధులు విడుదల చేశారన్నారు. దీనిపై విచారణ చేపట్టాల్సి ఉందని, అంతవరకు జిల్లా డీఆర్‌డీఏ కార్యాలయంలో విధులు నిర్వహించాలని ఆదేశించినా జిల్లా కేంద్రంలో రిపోర్టు చేసుకోకపోగా ఆదేశాలను ఉల్లంఘించారన్నారు. దీంతో ఏపీఎంను సస్పెండ్ చేశామని వెల్లడించారు.

మదనపల్లెలో భారీ వర్షం

మదనపల్లె, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మదనపల్లెలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. రాత్రి 9 గంటల నుంచి అర్ధరాత్రి వరకు వర్షం పడుతూనే ఉంది. దీంతో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అయింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. వాహనాల రాకపోకలు స్తంభించిపోగా పట్టణ ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. ఆర్టీసీ బస్టాండు, అంబేడ్కర్ సర్కిల్, బెంగళూరు బస్టాండు, చిత్తూరు బస్టాండు, గాంధీ రోడ్డులోని ఎంఎల్ఎల్ హాస్పటల్ వద్ద రోడ్లపై నీరు నిలిచి చెరువులను తలపించాయి. నాలుగు రోజులుగా ఎండలు ఎక్కువై ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించినట్లయింది. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.



అంబేడ్కర్ సర్కిల్‌లో రోడ్డుపై నిలిచిన నీరు

ఆ విద్యుత్ లైన్ ఏమైంది..?

- కరెంటు స్తంభాలు, వైర్లు మాయం
- మధ్యలోని కండెక్టర్ స్వాహా
- అటువైపు చూడని కరెంటోళ్లు



వైరు మాయం కావడంతో అటు, ఇటు ఖాళీగా దర్శనమిస్తున్న విద్యుత్ లైన్



విద్యుత్ సరఫరా లేక ఆలయం ముందు ఖాళీగా ఉన్న విద్యుత్ స్తంభం



మదనపల్లె, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం కొత్తపల్లె పంచాయతీ సందిరెడ్డిపల్లె సమీపంలోని విద్యుత్ లైన్ కనిపించలేదు. సందిరెడ్డిపల్లె నుంచి టేకులపాళెం వెళ్లే ప్రధాన రోడ్డు వెంబడి ఘాట్ రోడ్డుపై నిర్మించిన బోయ కొండ గంగమ్మ ఆలయం వరకు కొన్నేళ్ల క్రితం విద్యుత్ లైను ఏర్పాటు చేశారు. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి స్థానికంగా ఉన్న దాతల సహకారంతో పాటు సొంత డబ్బులు వెచ్చించి రూ.10 లక్షల వ్యయంతో ఆలయం నిర్మించి పూజలు చేస్తున్నారు. ఈ క్రమంలో స్థానికులు అప్పటి నుంచీ ఏటా తిరునాళ్లు కూడా నిర్వహిస్తున్నారు. సందిరెడ్డిపల్లె, టేకులపాళెంతో పాటు మాలేపాడుకు వెళ్లే గ్రామస్థులు నిత్యం ఇక్కడ పూజలు చేసేవారు. పైగా అది ఘాట్ రోడ్డు కావడంతో వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామం నుంచి ఆలయం వరకు ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ లైన్ లాగగా, స్థానికులు వీధిలైట్లు ఏర్పాటు చేశారు. అయితే నాలుగేళ్లుగా మధ్యలో మూడు విద్యుత్ స్తంభాలు, అందులోని విద్యుత్ వైరు కనిపించడం లేదు. లైన్ మొత్తం తీసేశారు. దీంతో అప్పటి నుంచి ఆలయానికి విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో అంధకారం నెలకొంది. రాత్రివేళల్లో ఆ మార్గంలో వెళ్లాలంటేనే స్థానికులు, వాహనదారులు భయపడుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు నిరుపయోగంగా ఉన్న మరికొన్ని స్తంభాల మధ్య ఉన్న విద్యుత్ వైర్లను తీసేశారు. మరో రెండు విద్యుత్ స్తంభాల మధ్య గాలికి ఊగిసలాడుతున్న కండెక్టర్ కూడా చోరీకి గురి కాకముందే లైన్‌ను పునరుద్ధరించి విద్యుత్ సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా టేకులపాళెంకు వెళ్లే ఘాట్ రోడ్డు నిర్మాణంలో విద్యుత్ స్తంభాలను ధ్వంసం చేశారని స్థానికులు చెబుతున్నారు. లైన్లను తిరిగి ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖాధికారుల చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతున్నా స్పందన లేదని ఆలయ నిర్వాహకులు వాపోతున్నారు.

నడుములు విరగ్గొట్టండిరా...

- మంత్రితో ఫొటో దిగుతావా...
- కార్యకర్తపై ఎమ్మెల్యే ఆకేపాటి ఆగ్రహం



లోకార్జునరెడ్డిని సమావేశం నుంచి బయటికి పంపిస్తున్న పోలీసులు

సుండుపల్లె, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మంత్రికి బొకేలు ఇచ్చి ఫొటోలు దిగి.. సమావేశానికి వస్తావా.. నడుములు విరగ్గొట్టండిరా.. వాడిని తోసేయండిరా అంటూ వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డి తమ పార్టీ కార్యకర్తపై చిందులేశారు. గురువారం సుండుపల్లె మండల కేంద్రంలోని ఆరెమ్మ ఆలయం సమీపంలో జరిగిన వైసీపీ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు అనీషారెడ్డి హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే వానరాచపల్లెకు చెందిన వైసీపీ కార్యకర్త లోకార్జునరెడ్డి కార్యకర్తలను పట్టించుకోండి, కార్యకర్తలతో మాట్లాడండి అని ఎమ్మెల్యేని కోరారు. వెంటనే వైసీపీ రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి శేఖర్‌రెడ్డి ఎవడ్రా నువ్వు, ఏ పార్టీరా నీది, మంత్రికి బొకేలు ఇచ్చి ఫొటోలు దిగువాతా పోరా ఇక్కడ నుంచి అని దూషించారు. సభా వేదికపై ఉన్న ఎమ్మెల్యే కిందకు వచ్చి తోసేయండిరా వాడిని, పార్టీని నువ్వు మోసం చేశావు అని భుజం మీద చేయి వేసి తోసేశారు. ఇక్కడి నుంచి వాడిని తరిమేయండి, ఇక్క డ ఉంటే నడుములు విరగ్గొట్టిస్తాను అని ఆగ్రహం వ్యక్తం చేశా రు. వెంటనే పోలీసులు కలుగజేసుకుని లోకార్జునరెడ్డిని అక్క డి నుంచి పంపించి వేశారు. పార్టీ పుట్టినప్పటి నుంచి పార్టీ కోసం పనిచేశాను. ఎన్నికల్లో కూడా వైసీపీ గెలుపునకు పోరాడాను, ఎమ్మెల్యే తీరు సరికాదు, బాధలు చెప్పుకుందామంటే తోసేస్తారా, కొడతారా అని ఆవేదన వ్యక్తం చేశారు.

విషద్రావణం సేవించి వ్యక్తి ఆత్మహత్య


అమరనాథ్‌రెడ్డి

పెద్దమండ్యం, జూలై 17(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి మద్యంలో విషద్రావణం కలుపుకొని తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పెద్దమండ్యం మండలంలో జరిగింది. పోలీసులు, గ్రామ స్థుల కథనం మేరకు.. పెద్దమండ్యం మండలం సి.గొల్లపల్లి గ్రామ పంచాయతీ రెక్కల కొండకు చెందిన అమరనాథ్‌రెడ్డికి గుర్రంకొండ మండలం సంగసముద్రం గ్రామ పంచాయతీ యల్లంవారిపల్లికు చెందిన రెడ్డెమ్మతో పదిహేనేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు వున్నారు. మేస్త్రీ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబ పోషణ కొన్నేళ్లు సాఫీగా సాగింది. హైదరాబాదు, బెంగుళూరు పట్టణాల్లో మేస్త్రీ కూలీ పనులు చేశారు. రెండేళ్ల క్రితం మదనపల్లి తట్టివారిపల్లిలో వారు నివాసం వుంటున్నారు. ఈ క్రమంలో అమరనాథ్‌రెడ్డి మద్యానికి బానిసయ్యాడు. బుధవారం మధ్యాహ్నం స్వగ్రామమైన రెక్కలకొండ పల్లికు అమరనాథ్‌రెడ్డి (37) వచ్చాడు. అదే రోజు మధ్యాహ్నం మద్యంలో వాస్మోల్ కలుపుకొని తాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అతని అమ్మ సుబ్బలక్ష్మీని బెదిరించాడు. గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనంలో రాయచోటి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కడప రిమ్స్‌కు రెఫర్ చేశారు. అసుపత్రికి తరలించగా అదే రోజు సాయంత్రం 5 గంటలకు మృతి చెందాడు. మృతుడి భార్య రెడ్డమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

మహిళ మృతి...


వైష్ణవి (ఫైల్‌ఫొటో)

చిన్నమండెం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేశాపురం దేవళంపేటకు చెందిన దేరంగుల వైష్ణవి (22) బుధవారం సాయంత్రం విషద్రావణం తాగడంతో మెరుగైన చికిత్స కోసం కడపకు తీసుకెళ్లినట్లు తెలిపారు. గురువారం ఉదయం హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటూ మృతి చెందింది. ఈమె 20 రోజులు ముందు చిన్నమండెం పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి భర్త మీద కంప్లైంట్ ఇచ్చింది. వాళ్ల భర్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి కంప్లైంట్ ఇచ్చింది. ఎస్‌ఐ సుధాకర్ కౌన్సెలింగ్ ఇచ్చి పంపించాడని మృతురాలికి 18 నెలల పాప, ప్రస్తుతం ఆమె గర్భవతిగా ఉంది. వాళ్ల తల్లి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గడ్డివామికింద పడి ఇద్దరు..


మృతి చెందిన శ్రీరాములురెడ్డి, శంకర్‌రెడ్డి

రామసముద్రం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): వర్షానికి తడవకుండా ఉండడానికి ఓ ఇద్దరు వ్యక్తులు పొలంలోని ఓ గడ్డి వామి కిందకు వెళ్లగా వామి మీద పడడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. మృతుల కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. మండలంలోని నారిగానిపల్లెకు చెందిన శ్రీరాములురెడ్డి (70), ఆల్విపల్లెకు చెందిన శంకర్‌రెడ్డిలు బుధవారం ఆంధ్ర-కర్ణాటక సరిహద్దులోని మామిడి తోట నుంచి వస్తుండగా ఒక్కసారిగా వర్షం ప్రారంభమైంది. వర్షానికి తడవకుండా ఉండేందుకు సమీపంలోని గంగాధర్ పొలంలో ఉన్న గడ్డివామి కిందకి వెళ్లారు. అదే సమయంలో గాలి వాన తాకిడికి గడ్డి వామి ఒక్కసారిగా కూలిపోయి శ్రీరాములురెడ్డి, శంకర్‌రెడ్డిలపై పడడంతో ఊపిరాడక వారు అక్కడికక్కడే మరణించారు. మృత్యువు వాన రూపంలో వచ్చి వృద్ధుల ఆయువు తీసిందని మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. రెండు గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

విద్యుత్ షాక్‌తో వృద్ధుడు...


మృతిచెందిన సుబ్రమణ్యం


నందలూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాటూరు గ్రామ పంచాయతీ ఎగువ కుమ్మర పల్లె గ్రామంలో గురువారం సాయంత్రం మారం సుబ్రమణ్యం(64) అనే వృద్ధుడు విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. మృతుని కుమారుడు మారం శంకరయ్య వివరాల మేరకు.. తన తండ్రి సాయంత్రం ఆరు గంటల సమయంలో బహిర్భూమికి వెళ్లి నీటితొట్టి వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగిలి షాక్‌కు గురై మృతిచెందినట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఐసీడీఎస్ 'కుక్కర్ల' కేసులో సీడీపీవో రమాదేవికి ఊరట

కలికిరి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సంచలనం కలిగించిన ఐసీడీఎస్ ప్రెజర్ కుక్కర్ల కుంభకోణం కేసులో దోషులుగా తేలిన ముగ్గురు సీడీపీవోల్లో గతంలో లక్కిరెడ్డిపల్లెలో పనిచేసి, ప్రస్తుతం సీకేదిన్నె ప్రాజెక్టు సీడీపీవోగా ఉన్న రమాదేవికి ఊరట దక్కింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో వంట చేయడానికి ఉద్దేశించిన ప్రెజర్ కుక్కర్ల కొనుగోలులో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ప్రెస్టేజ్ బ్రాండు కాకుండా నాసిరకం కుక్కర్లు కొనుగోలు చేసి పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగానికి కొంతమంది సీడీపీవోలు పాల్పడిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి దాదాపు పదేళ్లుగా అనేక విచారణ దశలు దాటుకుని చివరకు అప్పట్లో కడప సీడీపీవోగా పనిచేసిన వి.అరుణకుమారి, లక్కిరెడ్డిపల్లె సీడీపీలో వి.రమాదేవి, సిద్దవటం సీడీపీవో పి.నిర్మలను దోషులుగా నిర్ధారిస్తూ ఈ ఏడాది ఏప్రిల్ 23 ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీని పైన అప్పటి లక్కిరెడ్డిపల్లె.. ప్రస్తుతం సీకే దిన్నె ప్రాజెక్టు సీడీపీవోగా పనిచేస్తున్న వి.రమాదేవి తాను నిర్దోషురాలంటూ గత నెల 19న ప్రభుత్వానికి అప్పీలు చేసుకుంది. లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టుకు సంబంధించి ప్రెస్టేజీ కంపెనీ బదులుగా నాసిరకానికి చెందిన 5 లీటర్లతో 337, 7.5 లీటర్లతో మరో 337 సరఫరా జరిగిన మాట వాస్తవమే అయినా తిరిగి నాసిరకం కుక్కర్ల బదులుగా ప్రెస్టేజీ కంపెనీ కుక్కర్లు తెప్పించినట్లు తన అప్పీలులో రమాదేవి పేర్కొంది. తాను జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారిగా పదోన్నతి పొందేందుకు అర్హురాలిగా వున్నానని, ప్రభుత్వం దోషిగా నిర్ధారించిన కారణంగా తనకు పదోన్నతి అవకాశం లేకుండా పోతుందని తెలుపుకుంది. దీంతో మానసిక వేదనతోపాటు, ఆర్థికంగా కూడా నష్టపోతానని విన్నవించింది. ఈ అప్పీలులోని పూర్వాపరాలను పరిశీలించిన ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఉత్తర్వును రద్దుపరిచి రమాదేవిని నిర్దోషిగా ప్రకటిస్తూ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అత్యాశకు పోయి మోసపోయారు

- అంకెల రాత పేరుతో బురిడీ...
- నమ్మిన పాపానికి నడిరోడ్డున పడ్డారు
- జిల్లాలో 5 వేల మందికి పైగా బాధితులు



రూ.3వేలు డిపాజిట్‌తో పొందిన మెంబర్‌షిప్ కార్డు

కురబలకోట, జూలై 17(ఆంధ్రజ్యోతి): మనిషికి ఉన్న అవసరాల మేరకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఆర్జించవచ్చనే అత్యాశకు పోయి మోసపోయారు. మనిషికి ఉన్న డబ్బు అవసరాలు ఎదుటి వారి మాయమాటలకు గుడ్డిగా నమ్మి సొమ్ములను పోగొట్టుకుంటున్నారు. నిత్యం ఇలాంటి మోసాలను తరచూ ఏదో ఒక చోట చూస్తూనే ఉన్నాం. కాగా ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్, వివిధ రకాల యాప్‌లలో మోసపోయిన వారిని మనం రకరకాల మాధ్యమాల ద్వారా చూస్తూనే ఉన్నాం. అయితే వాటికి భిన్నంగా కొంత మంది కొత్త అవతారమెత్తి కొత్త రకపు అక్రమ వసూళ్లు చేసి మోసానికి పాల్పడ్డారు. మనిషికి ఉన్న ఆశను ఆధారంగా చేసుకుని ఎలైట్ క్రీవ్స్ డేటా సొల్యూషన్స్ సంస్థ పేరుతో భారీ స్థాయిలో దోపిడీకి పాల్పడ్డ కొత్త రకం మోసం వెలుగులోకి వచ్చింది. ఈ సంస్థ ద్వారా అంకెల రాత పేరుతో అమాయక ప్రజలను బురిడీ కొట్టించి భారీస్థాయిలో డబ్బులు కాజేశారు. ఈ సంస్థ మోసాలు కురబలకోట మండలం అంగళ్లలో వెలుగు చూసింది. దీంతో జిల్లాలోని మదనపల్లె, పీలేరు, చింతామణి తదితర ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు బయటపడింది. గత కొద్ది రోజులు క్రితం కర్ణాటకకు చెందిన ఒక వ్యక్తి ఎలైట్ క్రీవ్స్ డేటా సొల్యూషన్స్ సంస్థను ఏర్పాటు చేశారు. అతడు బెంగళూరులో అక్కడే ఉంటూ కార్యకలాపాలను సాగిస్తున్నాడు. తన చేతికి మట్టి అంటకుండా స్థానికంగా ఉన్న కొంతమందికి ఆ సంస్థలో ఉద్యోగావకాశాలు కల్పించారు. స్థానికంగా మొబైల్ షాప్ నిర్వహించే దుకాణదారుడు, అతని సమీప బంధువు ఈ సంస్థను ఆ కార్యకలాపాలను చూసుకునేవారు.


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

రూ.3 వేలతో మెంబర్షిప్

ఈ సంస్థలో చేరేవారు ఒకసారి రూ.3వేలు చెల్లించి మెంబర్‌షిప్ పొందాల్సి ఉంటుంది. దానికి గానూ ఆ సంస్థలో పని చేసేవారు వారికి కొన్ని పేపర్లు ఇస్తారు. ఆ పేపర్లకు గానూ అదనంగా మరో 200 చెల్లించాల్సి ఉంటుంది. ఆ పేపర్లలో 10 నుంచి 30 వరకు అంకెలు రాస్తే రూ.15, 31-60 వరకు రాస్తే రూ.20, 61-80 వరకు రాస్తే రూ.25, 81-90వరకు రాస్తే రూ.30, 91-100 వరకు రాస్తే రూ.50 చెల్లిస్తారు. అలాగే కొన్ని సందర్భాల్లో 1001 నుంచి 1500 వరకు, 1501 నుంచి 2000 వరకు రాయాల్సి ఉంటుంది. మెంబర్‌షిప్ పొందిన వారికి 100 పేపర్లు ఇస్తారు. వీటిని పూర్తి చేస్తే రూ.5 వేలు చెల్లిస్తారు. అలా ఆశ పడి అంగళ్లు చుట్టుపక్కలకు చెందిన సుమారు 500 మందికి పైగా డిపాజిట్ చెల్లించి మెంబర్షిప్ పొందారు. మొదట్లో కొంతమంది అంకెలు రాసి తీసుకెళ్లిన పేపర్లకు డబ్బులు చెల్లించారు. అనంతరం ఏదో ఒక చిన్నచిన్న తప్పులను చూపుతూ డబ్బులు చెల్లించకుండా మోసం చేసేవారు. అంతేకాకుండా ఇందులో మెంబర్‌షిప్ పొందిన వారు తిరిగి ముగ్గురిని అందులో జాయిన్ చేపిస్తే వారికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున రూ.3వేలు చెల్లిస్తామని ఆశ చూపడంతో చైన్‌లింక్ స్కీమ్‌లా పాకింది. దీంతో కొంతమంది డబ్బులను సంపాదించడంతో వాళ్లే దీనిపై ప్రచారం చేశారు. దీంతో నమ్మి చాలా మంది ఈ స్కీమ్‌లో చేరారు. గత కొద్ది రోజులుగా తప్పుల పేరుతో డబ్బులు చెల్లించకుండా మోసానికి పాల్పడటంతో తాము మోసపోయామని బాధితులు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగు చూసింది. జిల్లా వ్యాప్తంగా 5 వేల మందికి పైగా ఈ సంస్థలో మెంబర్‌షిప్ పొందినట్లు పలువురు చెబుతున్నారు. కాగా ముదివేడు స్టేషన్ పరిధిలో ఇప్పటిదాకా 180 మంది దాకా బాధితులు ఫిర్యాదు చేయగా మరికొంతమంది గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయి. కాగా గురువారం రూరల్ సీఐ సత్యనారాయణ అంగళ్లలోని సంస్థ వద్దకు చేరుకుని విచారించి ఆ సంస్థకు సంబంధించిన పలు రకాల పత్రాలను తీసుకుని, అక్కడ పని చేస్తున్న సిబ్బందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఇలాంటి వాటిని నమ్మొద్దు

- దిలీప్‌కుమార్, ఎస్‌ఐ

డబ్బుల కోసం ఆశ చూపి నట్టేట ముంచేసే సంస్థలను నమ్మి మోసపోకండని ఎస్‌ఐ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిర్వాహకుడిపై కేసు నమోదు చేశాం. బాధితులకు న్యాయం చేసి ఆదుకుంటాం. అత్యాశకు పోయి మోసపోవద్దని ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే తమకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇంకా ఇలాంటి సంస్థలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

నిర్వాహకుడిపై కేసు నమోదు

మండలంలోని అంగళ్లు కదిరి రోడ్డులో నిర్వహిస్తున్న ఎలైట్ క్రీవ్స్ డేటా సొల్యూషన్స్ సంస్థ పేరుతో భారీ స్థాయిలో దోపిడీకి పాల్పడ్డ నిర్వాహకుడిపై ముదివేడు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే వీటికి సంబంధించి స్థానికంగా ఉన్న కొందరు ప్రోత్సాహంతో సంస్థలో మెంబర్‌షిప్ పొందామని వారిపై కేసులు నమోదు చేయకపోవడంతో పలు రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

పీలేరులోనూ 'అంకెల' బాధితులు

- రాత్రికి రాత్రే తిప్పేసిన బోర్డు

పీలేరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): అంగళ్లలో వెలుగుచూసిన ఎలైట్ క్రూస్ డేటా సొల్యూషన్స్ సంస్థ మోసాలు పీలేరులోనూ బయటపడ్డాయి. గడిచిన రెండు నెలలుగా ఆ సంస్థ పీలేరులోనూ తమ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలిసింది. పీలేరు మండలంతో పాటు పొరుగున ఉన్న కేవీపల్లె, కలికిరి, చిత్తూరు జిల్లా రొంపిచెర్ల, సదుం, తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలాలకు చెందిన సుమారు వేయి మంది ఆ సంస్థలో చేరడమే కాకుండా చైన్ లింక్ తరహాలో తమ స్నేహితులు, బంధువులను కూడా చేర్పినట్లు తెలిసింది. అంగళ్లు, కురబలకోట ప్రాంతానికి పలువురు తాము మోసపోయినట్లు గ్రహించి బుధవారం అక్కడి ఆ సంస్థ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టడం, పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో పీలేరులోని నిర్వాహకులు బుధవారం రాత్రి నుంచి తమ కార్యాలయం మూసివేశారు. అంగళ్లు ఘటన పత్రికల్లో రావడంతో పీలేరు ప్రాంత బాధితులు కూడా గురువారం ఉదయం పీలేరు కోటపల్లె క్రాసులోని ఆ సంస్థ కార్యాలయానికి చేరుకోగా తాళం వేసి ఉండడంతో తాము కూడా మోసపోయినట్లు గ్రహించారు. దీంతో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆ సంస్థ ప్రతినిధుల ఫోన్లు కూడా స్విచ్ఛాఫ్ వస్తుండడంతో చేసేది లేక పీలేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మధ్యతరగతి వారే అధికులు

ఎలైట్ క్రూస్ డేటా సొల్యూషన్స్ సంస్థ సాగించిన మోసంలో మధ్యతరగతి వారే అధికంగా ఉన్నారు. గృహిణులు, కళాశాల విద్యార్థినులు, చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్న వారు ఎక్కువ మంది ఉండగా పలు ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో అధ్యాపకులుగా పనిచేస్తున్న వారు కూడా మోసపోయినట్లు తెలుస్తోంది. దినవారీ స్టాకు రిజిష్టర్ మెయింటెన్స్ కోసం తాము అందించిన షీట్లలో అంకెలు నింపడమే ఉపాధి అని, వర్క్ ఫ్రం హోం తరహాలో ఇంటి పట్టునే ఉంటూ నెలకు రూ.15 వేల దాకా సంపాదించుకోవచ్చని నిర్వాహకులు నమ్మబలికారు. తమ సంస్థలో చేరేందుకు రూ.3050ల డిపాజిట్ చెల్లించాలని ప్రారంభంలో చెప్పిన నిర్వాహకులు ఆ తరువాత చైన్ మార్కెటింగ్‌కు తెరలేపారు. తమ సంస్థలో ఇతరులను చేర్పిస్తే చేర్పించిన వారికి రూ.వెయ్యి ఇన్సెంటివ్ ఇస్తామని చెప్పడంతో చాలా మంది తమ స్నేహితులు, బంధువులు, పొరుగు వారిని కూడా ఆ సంస్థలో చేర్పించారు. బుధవారం మధ్యాహ్నం కూడా కలికిరి ప్రాంతానికి చెందిన పలువురు మహిళలు తమ బంధువులను చేర్పించినట్లు సమాచారం. గురువారం ఉదయం ఆ కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో మోసపోయామని వారు లబోదిబోమంటున్నారు.


ఎలైట్ సంస్థ అందించిన కార్డులు చూపుతున్న మహిళలు

ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ చామకూరి శ్రీధర్


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్



రాయచోటి(కలెక్టరేట్), జూలై17(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఆరు ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన నియోజకవర్గాల్లో భూమి కేటాయింపు జరగాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం అమరావతిలోని సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో పీ-4 పాజిటివ్ పీపుల్ పర్స్పెషన్, ఎంఎస్ఎంఈ పార్కులు, ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, తదితర అంశాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీ-4 కార్యక్రమంలో ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శలతో మ్యాప్ చేసే ప్రక్రియ జరుగుతోందని, జిల్లాలో గుర్తించబడిన బంగారు కుటుంబాల అవసరాల గుర్తింపు తదితర ప్రక్రియలను త్వరగా పూర్తి చేసి మ్యాప్ చేయాలన్నారు. జనాభా నిర్వహణపై ప్రభుత్వ విధానాలపై తయారు చేసేందుకు ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ బ్యాంకు చేయూతతో నిర్వహిస్తున్న ర్యాంప్ ప్రాజెక్టులో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ సేవలు పంచాయతీరాజ్ సేవలు, రేషన్ పంపిణీ, దీపం 2.0, ఏపీఎస్ఆర్టీసీ సేవలపై ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించుకొని ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సేవలు, ప్రభుత్వ పనులకు ఉపయోగకరంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జెన్ చాట్ బాట్ ప్రాజెక్టుకు సహకరించేలా చర్యలు చేపట్టాలని సీపీవోను ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డీఆర్వో మధుసూదన్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ధ్వంసంపై ఎస్సీ కమిషన్ నోటీసు

- బాస్ అధినేత పీటీఎం శివప్రసాద్

మదనపల్లె, జూలై 17(ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం అంకిశెట్టిపల్లె సమీపంలోని బుద్ధునికొండలో బుద్ధుని విగ్రహం ధ్వంసం కేసులో జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ (ఎన్‌సీఎస్‌సీ) తీవ్రంగా పరిగణించిందని బాస్ అధినేత పీటీఎం శివప్రసాద్ పేర్కొన్నారు. ఈ నెల 11న భారతీయ అంబేడ్కర్ సేన(బాస్)తో కలసి సమతా సైనిక్‌దళ్ చేసిన ఫిర్యాదును పరిశీలించిన కమిషన్, గురువారం ఎస్పీకి నోటీసు జారీ చేసిందన్నారు. ఈ ఘటనపై సంపూర్ణ నివేదికను 30 రోజులోపు సమర్పించా లని, లేదంటే ఆర్టికల్ 338 ప్రకారం కమిషన్‌కు కల్పించిన న్యాయ అధికారులు వినియోగించి సమన్లు జారీ చేసే అవకాశం ఉందని కమిషన్ నోటీసులో పేర్కొన్నట్లు శివప్రసాద్ వివరించారు. అలాగే బుద్ధునికొండలో జరిగింది కేవలం విగ్రహ ధ్వంసం మాత్రమే కాదని, ఇది బౌద్ధుల ఆధ్యాత్మిక గౌరవం మీద జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఇందులో సక్రమంగా స్పందించని, చర్యలు చేపట్టని పోలీసులపై కేసులు వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

డీమ్డ్ టు బీ విశ్వవిద్యాలయంగా మిట్స్ కళాశాల



మిట్స్ కళాశాల, (ఇన్‌సెట్లో) కరెస్పాండెంట్ విజయభాస్కర్ చౌదరి

కురబలకోట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగళ్లు సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) ఇంజనీరింగ్ కళాశాలకు భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ 1956 యుజీసీ చట్టంలోని సెక్షన్-3 ప్రకారం డీమ్డ్ టు బీ విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి తెలిపారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని కళాశాలలో ఆయన మాట్లాడుతూ రాయలసీమలోనే కేంద్ర ప్రభుత్వ తొలి డీమ్డ్ టు బీ విశ్వవిద్యాలయంగా అవకాశాన్ని సాధించామన్నారు. కళాశాలను 1998లో మదనపల్లె సమీపంలో ప్రారంభించి 2002లో కురబలకోట మండలం అంగళ్లు సమీపంలో 30 ఎకరాల సువిశాల ప్రాంగణంలో సొంత భవనంలో ప్రారంభించి విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని అత్యాధునిక సౌకర్యాలను కల్పించామన్నారు. కళాశాలకు నాక్ ఏ ప్లస్, అటానమస్, అక్రిడేషన్ గుర్తింపులు సాధించడంతో పాటుగా ప్రపంచ సహకారాలు, ఇంటర్ డిసిప్లినరి పరిశోధనలు, ఫలితాల ఆధారితలో విద్యా ప్రయాణంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపును సాధించామన్నారు. ఈ కొత్త హోదాలో మెరుగైన విద్యా ప్రమాణాలను అందివ్వడంతో పాటు అంతర్జాతీయ సంబంధాలను ఏర్పాటు చేసుకుని నూతన ఆవిష్కరణలను సృష్టించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ గుర్తింపు అధ్యాపకులు, విద్యార్థుల నిరంతర ప్రయత్నాలకు నిదర్శనమన్నారు. ప్రపంచస్థాయి అభ్యసన వాతావరణాన్ని పెంచి పరిశ్రమలకు తగ్గట్టుగా అవసరయ్యే గ్రాడ్యుయేట్‌లను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందివ్వడమే తమ ధ్యేయమన్నారు. కాగా కళాశాలలో దాదాపుగా 9 వేల మందికి పైగా విద్యాభ్యసిస్తున్నారన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో సీఎస్ఈ, ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఏఐఎంఎల్, డేటా సైన్స్, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, సివిల్ కోర్సులు పీజీ నందు ఎంసీఏ, ఎంబీఏ, ఎంటెక్ నందు సీఎస్ఈ, వీఎల్ఎస్ఐ అండ్ ఎంబెడెడ్ సిస్టమ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా కళాశాలకు డీమ్డ్ బిటు విశ్వవిద్యాలయంగా గుర్తింపు రావడంతో సంబరాలు చేసుకున్నారు.

నీటమునిగిన వ్యక్తి మృతదేహం లభ్యం


గాలింపు చర్యలు పరిశీలిస్తున్న సీఐ బాబు, నరేష్ (ఫైల్‌ఫొటో)

ఒంటిమిట్ట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సోమశిల బ్యాక్‌వాటర్‌లో నీటమునిగిన తోడేటి నరేష్ (29) మృతదేహం గురువారం ఉదయం లభ్యమైంది. మృతుని కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. మండలంలోని దవంతరంపల్లె గ్రామానికి చెందిన నరేష్ గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ ప్రాంతంలో గొర్రెలకు మేత తగ్గడంతో మండలంలోని సోమశిల బ్యాక్‌వాటర్ ప్రాంతమైన బందర్‌పల్లె గ్రామానికి మూడు రోజుల క్రితం గొర్రెలతో వెళ్లాడు. బుధవారం మధ్యాహ్నం తన గొర్రెలకు మందులు తాపించి చేతులు శుభ్రం చేసుకునేందుకు బ్యాక్‌వాటర్‌లోకి వెళ్లగా బుధవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు నీటమునిగిపోయాడు. ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గజ ఈతగాళ్లను రప్పించి వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం చీకటి పడడంతో గాలింపు చర్యలను నిలిపివేశారు. గురువారం సీఐ బాబు ఆధ్వర్యంలో తిరిగి గాలింపు చర్యలు చేపట్టారు. బ్యాక్‌వాటర్ మధ్యలో మృతదేహాన్ని కనుగొన్నారు. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం కడపకు తరలించారు. మృతునికి భార్య, 8 నెలల కుమార్తె ఉన్నారు. నరేష్ మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వ్యవసాయ ఏడీఏల బదిలీల్లో మార్పులు

కలికిరి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖ జరిగిన బదిలీల్లో పెద్ద ఎత్తున మార్పులు చేస్తూ గురువారం ప్రభుత్వం తాజా ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ జేడీఏ, డీడీఏ, ఏడీఏలను పెద్ద సంఖ్యలో బదిలీలు చేస్తూ ఆదేశాలిచ్చింది. అయితే అందులో ఒక జేడీఏ, నలుగురు డీడీఏలు, 24 మంది ఏడీఏల బదిలీల్లో మార్పులు చేస్తూ తాజాగా ఉత్తర్వులిచ్చింది. గతంలో నెల్లూరు జిల్లా శిక్షణ కేంద్రం నుంచి కడప ఏడీఏగా బదిలీ చేసిన ఏడీఏ జి.లక్ష్మీమాధవి ఉత్తర్వులను మార్చి తాజాగా ఉదయగిరి ఏడీఏగా బదిలీ చేశారు. బద్వేలు ఏడీఏగా బదిలీ అయిన కె.రామమోహన్‌రెడ్డిని ముద్దనూరు ఏడీఏగా, మైదుకూరుకు బదిలీ చేసిన వి.వెంకటసుబ్బయ్యను బద్వేలు ఏడీఏగా మార్చారు. వాల్మీకిపురానికి బదిలీ చేసిన కవితను చిత్తూరు జిల్లా నగరి ఏడీఏగా నియమించారు. అయితే వాల్మీకిపురానికి ఏడీఏగా ఎవరినీ నియమించలేదు. ఈ మేరకు వ్యవసాయ, సహకార శాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ మార్పుల జాబితాను ప్రకటించారు.

పోలీసులకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

రాజంపేట టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పోలీసుశాఖలో పనిచేస్తున్న ప్రతిఒక్కరూ ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని ఏఎస్పీ మనోజ్ రామ్‌నాథ్‌హెగ్డే పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్త్ క్యాంపులో పోలీసులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీవీఎన్ రాజు, డాక్టర్ అనిల్ పాల్గొన్నారు.

చిచ్చరపిడుగు... ఈ బుడతడు

- పొట్టి వాడైనా.. మహా ఘటికుడు
- అనర్గళంగా ఆరుభాషలు మాట్లాడుతాడు..
- ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించాడు
- గూగుల్‌తో కలిసి పనిచేయడమే లక్ష్యం



చదువుకుంటున్న బుడతడు సనత్‌కుమార్

వేంపల్లె, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పొట్టివాళ్లు మహా గట్టివాళ్లు అంటారు. ఈ బాలుడి ఎత్తు రెండున్నర అడుగులు. నాలుగేళ్ల తర్వాత జన్యులోపం బయటపడింది. ఏళ్లు గడుస్తున్నా ఎదుగుదల లేకపోయింది. దీంతో ఆత్మన్యూనతా భావంతో బయటకు వెళ్లలేకపోయాడు. తల్లిదండ్రులు చదువుకుంటే భవిష్యత్తు ఉంటుందని హిత బోధ చేయడంతో ఈ బుడతడు చదువుపై ఆసక్తి పెంచుకున్నాడు. 10వ తరగతిలో 89 శాతం మార్కులతో పాసయ్యాడు. ఇప్పుడు ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించాడు. ఇక ఈ బాలుడికి అపార మేధస్సు ఉంది. అనర్గళంగా ఆరు భాషలు మాట్లాడగల డు. గూగుల్ సంస్థ ద్వారా అవార్డు పొంది స్కాలర్‌షిప్ తీసు కుంటున్నాడు. ఈ బుడతడి గురించిన ఆసక్తికర వివరాల్లోకి వెళితే...

అనంతపురం పట్టణానికి చెందిన లక్ష్మీప్రసాద్, పల్లవి క్యాటరింగ్ కూలీలుగా పనిచేస్తున్నారు. వీరికి సనత్‌కుమార్, హర్ష కుమారులు సంతానం. 2009లో సనత్‌కుమార్ జన్మించగా తర్వాత కొద్ది సంవత్స రాలకు హర్ష పుట్టాడు. సనత్‌కుమార్‌కు మూడు నాలుగేళ్ల వయస్సు వరకు శరీరంలో ఎదుగుదల ఉండేది. తర్వాత వయసు పైబడుతున్నా ఎదుగుదల లేక పోవడంతో డాక్టర్లను సంప్రదించగా.. జన్యులోపం వల్ల ఎదుగుదల లేదని చెప్పారు. దీంతో మొదట్లో ఆత్మన్యూనతా భావంతో ఇంటి నుంచి బయటకు వెళ్లేవాడు కాదు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుంద ధైర్యం చెప్పారు. దీంతో చదువుకునేందుకు ఆసక్తి కనబరిచాడు. ఇక సర్వశిక్ష అభియాన్ అధికారి రామ్ బాలుడిని ప్రోత్సాహించారు. దీంతో విజయవాడ సమీపంలోని పెనమలూరు వికలాంగ విభాగం పాఠశాలలో చదువుకున్నాడు. 10వ తరగతిలో 500/444 మార్కులు సాధించాడు. ఈ మార్కులతో ఇడుపుల పాయ ట్రిపుల్‌ఐటీలో సీటు లభించగా గురువారం జాయిన్ అయ్యాడు.



ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో తల్లిదండ్రులతో కలసి అడ్మిషన్ ఫైల్ అందుకుంటున్న సనత్‌కుమార్

అనర్గళంగా ఆరు భాషలు

ఈ బుడతడు మహా తెలివైన వాడు. అనర్గళంగా ఆరు భాషలు మాట్లాడగలడు. యూట్యూబ్ ద్వారా ఉర్దూ, హిందీ నేర్చుకు న్నాడు. తల్లి ద్వారా తెలుగు, ఇంగ్లీష్, కన్నడ, పూర్వీకులు మరాఠి అయినందున ఆ భాషను అనర్గళంగా మాట్లాడుతున్నాడు. ప్రస్తుతం ట్రిపుల్‌ఐటీలో చేరిన ఈ చిచ్చరపిడుగుకు మంచి భవిష్యత్తు ఉంటుందని అక్కడి అధికారులు తెలిపారు.

గూగుల్‌తో కలిసి పనిచేయడమే లక్ష్యం

సనత్‌కుమార్ 8వ తరగతి చదివే సమయంలో గూగుల్ ఆన్ లైన్‌లో పోటీ పరీక్షలో పాల్గొన్నాడు. ఢిల్లీకి వెళ్లి అవార్డుతో పాటు స్కాలర్‌షిప్ పొందాడు. ఇపుడు ట్రిపుల్ ఐటీలో చేరాడు. ట్రిపుల్ ఐటీలో వచ్చిన అవకాశంతో ఇంజనీరంగ్ పూర్తిచేసి గూగుల్ సంస్థతో కలిసి పనిచేయడమే లక్ష్యమని ఆ బుడతడు ఆంధ్రజ్యోతికి తెలిపారు.

బదిలీలు పొందిన ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే చెల్లించాలి



డీఈఓకు వినతిపత్రం సమర్పిస్తున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

కడప ఎడ్యుకేషన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల జరి గిన టీచర్ల బదిలీలలో పొజి షన్ ఐడీలు లేని కారణంగా బదిలీలు పొందిన సగం మంది టీచ ర్లకు జూన్ నెల వేతనాలు చెల్లించలేదని, వెంటనే ఆ జీతాలు చెల్లించ డానికి చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షుడు ఎ.శ్యామ్‌సుందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక డీఈవో కార్యాలయంలో గురువారం జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ జూన్ నెలలో జరిగిన బదిలీల్లో బది లీలు పొంది రిలీవర్లు రాని కారణంగా పాత పాఠశాలలోనే పనిచేస్తున్న ఉపా ధ్యాయులందరినీ వెంటనే రిలీవ్ చేసి నూతన పాఠశాలకు పంపించాలన్నారు. ఎంఈవో కార్యాలయాల్లో అనధికారికంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యా యులపై, సంబంధిత ఎంఈవోలపై చర్యలు తీసుకోవాలని కోరారు. పదో తరగతి మూల్యాంకన పరీక్షలు, మూల్యాంకన విధులలో పాల్గొన్న సిబ్బందికి వెంటనే పారితోషికం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాదర్‌బాష, శ్రీనివాసరెడ్డి, పూర్వ జిల్లా అధ్య క్షుడు గురయ్య, జిల్లా కౌన్సిలర్లు రామచంద్రారెడ్డి, నరసింహులు, గురయ్య, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను విమర్శించే అర్హత సతీష్‌రెడ్డికి లేదు : ఎమ్మెల్సీ

పులివెందుల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను విమ ర్శించే అర్హత వైసీపీ నాయకుడు సతీష్‌రెడ్డికి లేదని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్సీ తన ఇంటి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడును, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను సతీష్‌రెడ్డి పదేపదే విమర్శిస్తున్నారన్నారు. విమర్శలు గుప్పించే ముందు మీస్థాయిని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈరోజు జగన్ మెప్పు కోసం పదేపదే విమర్శలు చేయడం అది మీకే చెల్లిందన్నారు. 2005లో వేల్పుల సింగిల్‌విండో ఎన్నికల సమయంలో జరిగిన కాల్పుల ఘటనను అప్పుడే మరచిపోయావా అని ఆయ న విమర్శించారు. అందుకు సంబంధించిన కేసులో ఇప్పటికి మేము కోర్టుల చుట్టూ తిరుగుతున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీచైర్మన్ రాఘవరెడ్డి, టీడీపీ నాయకులు తొండూరు రమణారెడ్డి, మైసూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు పీఆర్ ఇంజనీర్ల ఇంక్రిమెంట్లు కోత

- జమ్మలమడుగు సీసీ రోడ్ల నిర్మాణాల్లో అక్రమాల ఫలితం

కలికిరి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కడప జిల్లాలో ముగ్గురు పంచా యతీ రాజ్ ఇంజినీర్ల ఇంక్రిమెంట్లలో కోత విధిస్తూ ప్రభుత్వం గురువారం ఆదే శాలు జారీ చేసింది. జమ్మలమడుగు మండలం పెద్ద దండులూరు కొత్త ఎస్సీ కాలనీలో నిర్మించిన సీసీ రోడ్లలో కొలతలు, నాణ్యత విషయాల్లో తీవ్రమైన అక్రమాలు జరిగినట్లు ప్రభుత్వం నిర్ధారించింది. ఉపాధి హామీ పథకంలో మంజూరయిన ఈ సీసీ రోడ్ల పై అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు విజిలెన్స్ గుర్తించి 2017 ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. దీని పైన అప్పట్లో దీనిపై విచారణ నిర్వహించిన కడప పీఆర్ సర్కిల్ ఎస్ఈ అక్రమాలు వాస్తవమేనని పేర్కొంటూ నివేదిక అందజేశారు. అప్పట్లో మొత్తం రూ.7,50,980ల మేరకు అవినీతి జరిగినట్లు తేల్చా రు. మొదట్లో అక్రమాలకు కారకులుగా మొత్తం ఐదుగురు ఇంజినీ ర్లను బాధ్యులుగా గుర్తించారు. ఆ పైన ఇంజినీర్లు పంపుకున్న వివరణలు, సంజాయిషీల అనంతరం తాజాగా ముగ్గురు ఇంజి నీర్లను పూర్తి బాధ్యులుగా నిర్ధారిస్తూ ప్రభుత్వం వారి వార్షిక ఇంక్రిమెంట్లలో కోత విధించింది. అప్పటి జమ్మలమడుగు పంచాయతీ రాజ్ డీఈఈ (ప్రస్తుతం ప్రొద్దుటూరు డీఈఈ) టి.గోపాల్‌దాస్, జమ్మలమడుగు మండల ఇంజినీరింగ్ అధికారి కెస్.విజయభాస్కర్ రెడ్డి (ప్రస్తుతం జమ్మలమడుగు ఇన్‌చార్జీ డీఈఈ), జమ్మలమడుగు పీఆర్ఐ సబ్ డివిజన్ డీఈఈ పి.వెంకట రావు (ప్రస్తుతం కమలాపురం పీఆర్ఐ డీఈఈ)లను ఈ అక్ర మా ల్లో దోషులుగా నిర్ధారించి వార్షిక ఇంక్రిమెంట్లు కోత విధించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూ షణ్ కుమార్ ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.


రెండు కార్ల పంటలు పండేలా సాగునీరిస్తాం..

- ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి



కేసీ కెనాల్‌కు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు, ప్రవహిస్తున్న నీరు

వల్లూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం రైతుల ప్రభు త్వమని, ప్రతి రైతు రెండు కార్లు పంటలు పండించేలా సాగునీరు అం దిస్తామని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆదినిమ్మాయపల్లె డ్యాం నుంచి కేసీ కెనాల్‌కు నీటిపారుదల శాఖ అధికారులు, రైతులతో కలిసి నీటిని వదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దూరదృష్టితో రైతుల కోసం కృషి చేస్తు న్నారన్నారు. ముఖ్యంగా కమలాపురం నియోజకవర్గంలో 13వేల ఎకరాలకు సాగు నీరందిస్తామని, అలాగే కేసీ కెనాల్ ద్వారా ఆయ కట్టు రైతులు సుమారు 7500 ఎకరాలకు పైగా పంటలు సాగ య్యేందుకు నీటిని అందిస్తున్నామని అన్నారు. కడపలో జరిగిన మహానాడులో జీఎన్ఎ స్ఎస్ కాల్వకు సంబంధించిన పనులు చేస్తే తమ నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని సీఎం చంద్రబాబునాయుడుకు తెలుపగా ఆయన పరిశీలించి వెయ్యి కోట్లకు పైగా నిధులు కేటాయిస్తామని భరోసా ఇచ్చారన్నారు. కేసీ కెనాల్ పూడికతీత పనుల కోసం దాదాపు కోటి రూపాయలకు పైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. రైతులు దిగులు చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఎకరాకు సాగునీరు అంది స్తామని తెలిపారు. కార్యక్రమంలో కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, కేసీ కెనాల్ డీఈ చిన్నపుల్లయ్య, ఏఈ గంగిరెడ్డి, వల్లూరు, చెన్నూరు మండల టీడీపీ అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రమణారెడ్డి, శంకర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, మదన్‌మో హన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, సుబ్బారెడ్డి, నాగసుబ్బారెడ్డి, శివారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



కావలెను

కడపలో ప్రతిమ జ్యువెల్లర్స్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, సేల్స్‌గర్ల్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. కడప లోకల్ వారికి ప్రాదాన్యత. YV స్ట్రీట్, కడప. Cell : 99630 94475

Ajc-233168

10th, Inter, డిగ్రీ పాసయ్యే చాన్స్

చదువుమధ్యలో ఆపేసినా లేదా ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిగ్రీ, P.G., B.Tech., MBA, M.Tech. పాసయ్యే ఛాన్స్ కలదు. కీర్తనా అకాడమి, కడప. సెల్:62815 10785

Ajc-000

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టు మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.

AJA-237913

CHANGE OF NAME

SHAIK ASMA (old name) D/o. SHAIK OSMAN, D.NO. 10/1016, TRUNK ROAD, KADAPA, Y.S.R KADAPA DISTRICT, ANDHRA PRADESH, INDIA - 516001. Do hereby change my name to AASMA SHAIK (New Name), Hence forth then now I may be called as AASMA SHAIK.

AJC-000

CHANGE OF NAME

I, PATAN MOHAMMED ALI S/o. PATAN KHADER BASHA (Old Name), R/o. D.No. 36/256-2-A, Manasa Kalyana Mandapam, Chinnachowk, YSR Kadapa Dist., A.P.,-516002, have changed my name as PATAN MOHAMMAD ALI S/o. PATAN KHADER BASHA(New Name).

AJC-000

CHANGE OF NAME

SHAIK USMAN(oldname) S/o S ABDUL KHADAR, D.No. 10/1016, TRUNK ROAD, KADAPA, Y.S.R KADAPA DISTRICT, ANDHRA PRADESH, INDIA - 516001. Do hereby change my name to SHAIK OSMAN (New Name), Hence forth then now I maybe called as SHAIK OSMAN.

AJC-000

CHANGE OF NAME

I, Krishna Reddy Lakku (Old name), Residing at 4-8-258-d, Mythri Layout, Revenue Ward No.4, Pulivendula, YSR District A.P., hearby changed my name as Venkata Krishna Reddy Lakku (New name) as per Passport No.S7628702.

AJC-000

CHANGE OF NAME

I, Tappa Ameer Bashu (Old Name) residing at Flat No. 501, Jay R Towers, Beside Arogya Matha Church, Opp. Collector Bunglow, Yerramukkapalli, Kadapa City, YSR District, AP., Here by declare that I have changed my name as Shaik Tappa Ameer Basha (New Name) S/o Shaik Tappa Hussain Miya.

AJC-000

CHANGE OF NAME

I, Tappa Waheed (Old Name) residing at Flat No. 501, Jay R Towers, Beside Arogya Matha Church, Opp. Collector Bunglow, Yerramukkapalli, Kadapa City, YSR District, AP., Here by declare that I have changed my name as Shaik Tappa Vaheeda Parveen (New Name) W/o Shaik Tappa Ameer Basha

AJC-000

CHANGE OF NAME

★ I, KAREEMULLA BASHA SHAIK (Father of SHAIK MAHAMMAD SALEEM) R/o. 11/434, Jangam Mallap Street, Ammen Peer Road, Kadapa-516001, YSR Dist, A.P. Now I am Changed my Name to KAREEMULLA MASTHAN SHAIK. Henceforth, I will be known as KAREEMULLA MASTHAN SHAIK. AJH-003334

యూనిట్ కార్యాలయం

9985411183
9985411189

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

గుర్తు తెలియని వాహనం ఢీ... వ్యక్తి మృతి



కాశీప్రసాద్ మృతదేహం

పెండ్లిమర్రి, జులై 17 (ఆంధ్ర జ్యోతి): మండల పరిధిలోని యోగి వేమన యూని వర్శిటీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పాలగిరి వెంకట కాశీప్రసాద్ (54) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ మధుసూద న్‌రెడ్డి తెలిపారు. ప్రసాద్ తన స్వగ్రా మం నందిమండలం నుంచి బుధవా రం రాత్రి ద్విచక్రవాహనంపై కడ పకు వెలుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో అతని తల కు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో కడప రిమ్స్ ఆసు పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందా డు. మృతుడికి భార్య, ఒక కొడుకు, కూతురు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

పులివెందుల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): సింహాద్రిపురం మండలం లోని అగ్రహారం గ్రామానికి చెందిన సాకే అమర్‌నాథ్ (40) అనే రైతు అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువుల కథనం మేరకు వివరాల్లోకెళితే.... పంటల సాగుకోసం పలువురు ప్రైవేటు వ్యక్తుల వద్ద దాదాపు రూ.15లక్షల మేర అమర్‌నాథ్ అప్పులు చేశాడు. పంటలు సరిగా పండక పోవ డం, చేసిన అప్పులు తీరకపోవడంతో అప్పుల తెచ్చిన వారి దగ్గర నుంచి ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. దీంతో మనస్థాపం చెంది ఈనెల 9వ తేదీ విషద్రావణం తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే పులివెందులలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వెనుకంజలో కడప, అనంతపురం జట్లు



చెన్నకేశవ, కిరణ్‌కుమార్, అలెన్‌లియో

కడప స్పోర్ట్స్, జులై 17 (ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న ఏసీఏ అండర్-16 మెన్ మల్టీడే (మూడురోజుల) క్రికెట్ టోర్నమెం టులో భాగంగా గురువారం రెండు వేర్వేరు జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి. అందులో తమ ప్రత్యర్థి జట్లపై కడప, అనంతపురం జట్లు వెనుకంజలో వున్నాయి. వివరాలిలా..

ఏసీఏ క్రికెట్ మైదానంలో కర్నూలు-కడప జట్ల మధ్య సాగుతున్న మ్యాచ్‌లో టాస్ నెగ్గిన కడప జట్టు ఫీల్డింగ్ ఎంచు కుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన కర్నూలు జట్టు మొదటి ఇన్నిం గ్స్‌లో 65.3 ఓవర్లలో 157 పరుగులకే కుప్పకూలింది. ఇందులో రుత్విక్‌కళ్యాణ్ 40 పరుగులు చేశారు. బౌలింగ్ విభాగంలో కడప జట్టు బౌలర్ చెన్నకేశవ 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమ యానికి 24 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 54 పరుగులు చేసింది. దీంతో కడప జట్టు మరో 103 పరుగుల వెనుకంజలో వుంది.

కేవోఆర్ఎం క్రికెట్ మైదానంలో నెల్లూరు-అనంతపురం జట్ల మధ్య సాగుతున్న మరో మ్యాచ్‌లో టాస్ నెగ్గిన నెల్లూరు జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగి 59.5 ఓవర్లలో 224 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందులో అలన్‌లియో 61 పరుగులు, సుశాంత్ 42 పరు గులు చేశారు. అనంతపురం బౌలర్ కిరణ్‌కుమార్ 5 వికెట్లు పడ గొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 34 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 93 పరుగులు చేసింది. దీంతో అనంతపురం జట్టు మరో 131 పరుగుల వెనుకంజలో వుంది.

భర్తను హత్య చేసిన కేసులో ఇరువురు అరెస్టు

కడప క్రైం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కడప నగరం ఎర్రముక్క పల్లెకు చెందిన సుబ్బరాయుడును హత్య చేసిన కేసులో అతడి భార్య హర్షిత, బావమరిది హరిక్రిష్ణను అరెస్టు చే సినట్లు వన్‌టౌన్ సీఐ రామక్రిష్ణ తెలిపారు. ఎర్రముక్కపల్లెకు చెందిన సుబ్బరాయు డు టైల్స్ పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. పదేళ్ల క్రితం అక్క కూతురు హర్షితను వివాహం చేసుకున్నాడు. సుబ్బరాయుడు మద్యం తాగి తరచూ భార్యతో గొడవ పడుతుండేవాడని, ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి గొడవ పడుతుండగా ఆమె తన అన్నతో కలిసి గట్టిగా తోయడంతో తలకు తీవ్ర గాయమై చనిపోయినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇరువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఒప్పంద అధ్యాపకుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

కడప ఎడ్యుకేషన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఈ ఏడాది ఏప్రిల్ 30 వరకు పనిచేసిన అర్హులైన ఒప్పంద అధ్యాపకులు 2025-26 విద్యా సంవత్సరానికి రెన్యువల్స్ కోసం ఈనెల 19వ తేదీలోపు పని చేస్తున్న సంబంధిత కళాశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆర్ట్సుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుతో పాటు సంబంధిత సర్టిఫికెట్లు, ఎస్ఎస్‌సీ ధ్రువీకరణపత్రం జతచేయాలని ఆయన కోరారు.

ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దండి

- రాజులగురువాయపల్లె నుంచే పీ4
- విద్యాభివృద్ధి బాధ్యత ప్రజలదే..
- జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్



విద్యార్థుల ప్రతిభను పరిశీలిస్తున్న డీఈవో షంషుద్దీన్

ముద్దనూరు జూలై 17 (ఆంధ్రజ్యోతి): రాజు లగురువాయపల్లె గ్రామ ప్రజలు విద్యార్థులు భవిష్యత్‌కు బంగారు బాట వేస్తున్నారని, కా న్వెంట్ రహిత గ్రామంగా ముందుకు సాగ డం ఎంతో శుభపరిణామమని జిల్లా విద్యా శాఖాధికారి షంషుద్దీన్ అన్నారు. సీఎం చం ద్రబాబునాయుడు ఆశయం పీ4 అనే ఆలోచ నకు రాజులగురువాయపల్లె నుంచే శ్రీకారం చుట్టడం పట్ల గ్రామ ప్రజలను ఆయన అభి నందించారు. పీ4 మార్పులో భాగంగా మం డల పరిధి రాజులగురువాయపల్లె ప్రాథమి క, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురు వారం డీఈవో సందర్శించారు. అందులో భా గంగా ముందుగా డిజిటల్ తరగతి గదులకు వెళ్లి పరిశీలించారు. విద్యార్థులకు కొన్ని ప్రశ్న లు వేశారు. పిల్లలు సమాధానం చెప్పడంతో అభినందించారు. తరువాత ఎస్ఎంసీ సభ్యు లు, పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావే శం నిర్వహించారు. అందులో భాగంగా ఆ యన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి ముందుకు రావ డం ఎంతో శుభపరిణామమన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పిల్లలు లేకమూతపడ్డ ప్రాథమిక పాఠశాల పునర్ ప్రారంభమయ్యి ందన్నారు. దీంట్లో గ్రామవాసి వెంకటరమణ, ఉపాధ్యాయుడు రవిశంకర్ కృషి ఉందన్నా రు. గ్రామ ప్రజలు పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా గ్రామం నుం చే కాకుండా చుట్టుప్రక్క గ్రామాల నుంచి కా న్వెంట్‌కు వెళ్లే పిల్లలను ప్రభుత్వ పాఠశాల బాట పట్టించారన్నారు. పిల్లలకు అన్ని వస తులు ప్రజల భాగస్వామ్యంతోనే చేపడుతు న్నారని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగల న్నారు. రాష్ట్రంలో మార్పునకు ఇక్కడ నుంచే రావాలన్నారు. గ్రామ వాసి పావణి స్వచ్ఛంద వలంటీర్‌గా విద్యార్థులకు విద్యాబోధన చేయ డం ఆనందదాయకమన్నారు. కేరళ రాష్ట్రంలో చాలా గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో పాఠశాలల బలోపేతం జరుగుతోందన్నారు. 9 నుంచి 4 గంటల వరకు పాఠశాల సమ యం ఉన్నప్పటికీ పిల్లల భవిష్యత్ కోసం ఉ పాధ్యాయులు అదనపు సమయం కేటాయి స్తారని తెలిపారు. ప్రస్తుతం ఉన్నత పాఠశా లలో 134 విద్యార్థులు, ప్రాథమిక పాఠశాల లో 20 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వి ద్యా కమిటీల పర్యవేక్షణ కూడా ఉండాలన్నా రు. కార్యక్రమంలో ఎంఈవో నాగేశ్వరనాయ క్, హెచ్‌ఎం దస్తగిరి, ఎస్ఎంసీ చైర్మన్ రా ముడు, కిరణ్‌కమార్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, పి ల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఉత్పత్తులను రైతులకు విక్రయించాలి

పోరుమామిళ్ల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన అను మతి కలిగిన ఉత్పత్తులను మాత్రమే రైతులకు విక్ర యించా లని ఏడీఏ ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పోరు మామిళ్లలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకా ణాల్లో కర్నూలు డీఆర్‌సీ ఏడీఏ వెంకటేశ్వర్లు, గోవర్ధన్, కడప జేడీఏ కార్యాలయం సహాయ సంచాలకులు, స్థానిక వ్యవసా య సంచాలకులు మురళీధర్‌రెడ్డి, వ్యవసాయాధికారి చంద్ర హాసరెడ్డి కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సంద ర్భంగా ఆయా దుకాణాల్లోని రిజిస్టర్లను తనిఖీ చేసి రికా ర్డులు సక్రమంగా రాయాలని డీలర్లను హెచ్చరించారు. సరైన పత్రాలు లేని వాటిని పరిశీలించి అమ్మకాలను నిలుపుదల చేశారు. ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం అనుసరించి వ్యాపార లావాదేవీలు కొనసాగించాలన్నారు. ప్రతిరోజూ స్టాకు బోర్డు ధరల పట్టికను అప్‌డేట్ చేసి ఉంచాలన్నారు. లైసెన్సు లేకుండా వ్యాపార లాదేవీలు కొనసాగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

బోగాదమ్మ అమ్మవారి గుడిలో చోరీ

కమలాపురం రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పందిళ్లపల్లెలో ఇటీవల పునర్నిర్మాణం చేసిన బోగాదమ్మ అమ్మవారి గుడిలో చోరీ జరిగిన సంఘటన ఆల స్యంగా వెలుగు లోకి వచ్చింది. స్థానికుల వివరాల మేరకు.. మంగళవారం అర్ధరాత్రి సమయంలో దొంగలు అమ్మవారి ఆలయ తలుపులకు ఉన్న తాళం పగలగొట్టి లోపలకు ప్రవేశించారు. ఆలయింంలోని హుండీని రంపంతో తొలగించి గుడి పక్కకు తీసకెళ్లి అందులో డబ్బును దొంగలించినట్లు తెలిపారు. ఈ విషయం పోలీసులకు తెలిపినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మోకాళ్లపై మున్సిపల్ కార్మికుల నిరసన


మోకాళ్లపై నిరసన తెలుపుతున్న రాజంపేట మున్సిపల్ కార్మికులు

రాజంపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు గురువారం రాజంపేట మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మోకాళ్లపై నిలబడి నిరసన ప్రదర్శన చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం మారినా తమ తలరాతలు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ కోసం ప్రతి ఇంటి ముంగిట తెల్లవారుజాము నుంచే పరిశుభ్రం చేసే తమకు ఎటువంటి ప్రయోజనం చేకూరడడంలేదన్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పట్టణ కంపు అంతా ముక్కు మూసుకుని తొలగించే కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదన్నారు. వెంటనే ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే తమ ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పీవీ రమణ, కార్మిక నేతలు లక్ష్మీదేవి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో అత్యాధునిక పరికరాలు


ఆపరేషన్ చేస్తున్న డాక్టర్ నీలోఫర్ బేగం

లక్కిరెడ్డిపల్లె, జూలై17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం సురక్షితమని, ఇప్పుడు ఆస్పత్రిలో అత్యాధునిక పరికరాలు కూడా ఉన్నాయని లక్కిరెడ్డిపల్లె కమ్యూనిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలోఫర్ బేగం అన్నారు. ప్రభుత్వాస్పత్రిలో అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి రావడంపై ఆమె గురువారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని విధాలా పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ఎవరూ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాల్సిన అవసరం లేదని, కాన్పులు, ఆపరేషన్లు చేస్తున్నామని ఆమె తెలిపారు. చాలా మంది డబ్బు ఖర్చు పెట్టి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళుతున్నారని, ఇప్పుడు అక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.

ఉపాధ్యాయ కరదీపికలు పంపిణీ

నందలూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగనపల్లి వెంకటరమణ ప్రభుత్వం ఉపాధ్యాయులకు తయారు చేసిన కరదీపికలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నుంచి పది తరగతులకు బోధించే ఉపాధ్యాయుల కోసం పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ సమగ్ర శిక్ష వారు ఉపాధ్యాయ కరదీపికలను రూపొందించారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని బాలల భవిష్యత్‌కు పాటుపడాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్లోరీ కిరణ్‌ఉజ్వల, శిల్పి ఆనందాచారి, జీవీ ప్రసాద్‌రావు, ఆర్.రమణమ్మ, గొంటుముక్కల వెంకటరమణ, గీతా, జ్యోతిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి


పాఠశాలలో మధ్యాహ్న భోజనం తింటున్న తహసీల్దార్

రైల్వేకోడూరు,జూలై 17(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత గా ఉండాలని రైల్వేకోడూరు తహసీల్దార్ కోనేటి అమర్‌నాథ్ తెలిపారు. గురువారం రైల్వేకోడూరు పట్టణంలోని హెచ్ఎంఎం ఎయిడెడ్ హైస్కూలులో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రంగా పాత్రలను కడిగి వంట వండాలన్నారు. నాణ్యతలోపం లేకుండా చూడాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన తయారీ విభాగం వద్దకు వెళ్లి ఆహారాన్ని ఆరగించారు.

వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

రాజంపేట టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఇంటర్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు రావాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని గురువారం రాజంపేట పట్టణంలో పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ నేతలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల ఫీజుల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. దీంతో కళాశాలల నుంచి తీవ్ర ఒత్తిడికి గురై మధ్యలోనే చదువులు ఆపేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇక జీవో నంబరు 77 వల్ల ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ లేకుండా చేయడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేశారని, తక్షణమే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ నాయకులు శ్రీను, చందు, హరినాథ్, సుధీర్, కళ్యాణ్‌రాం, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాకను అభివృద్ధి చేయాలి

రాజంపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పదకవితా పితామహులు తొలివాగ్గేయకారుడు, శ్రీవారికి అపర భక్తుడైన తాళ్లపాక అన్నమాచార్యుల స్వగ్రామం తాళ్లపాక గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం తాళ్లపాక చెరువులో వెలసిన శివలింగాన్ని పరిశీలించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూల భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అత్తింజేరి శ్రీనాథ్, సుదర్శన్ థియేటర్ ఎండీ జవ్వాజి మోహన్‌రావు, సుదర్శన్, జవ్వాజి నారాయణ, జవ్వాజి అదృష్టదీపుడు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

నుండుపల్లె, జూలై17(ఆంధ్రజ్యోతి): పూర్వ విద్యార్థులు రూ.10,116 ఆర్థిక సాయం అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులురాలు షకీరాబేగం తెలిపారు. నుండుపల్లె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాగునీటి సమస్యను తీర్చేందుకు ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు కోసం ఆర్థిక సాయం చేశారన్నారు. పూర్వ విద్యార్థి, బీజేపీ రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామాజగదీశ్ రూ.5,116 మరో పూర్వ విద్యార్థి అనురాధ రూ.5 వేలు అందజేశారన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆర్‌వో ప్లాంట్‌కు సుమారు రూ.2.5 లక్షలు ఖర్చు వచ్చే అవకాశం ఉందని, మరికొంత మంది పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని కోరారు.

విద్యార్థుల అభ్యసనంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి


పాఠ్యాంశాలలో విద్యార్థినుల సామర్థ్యాలను తెలుసుకుంటున్న నరసింహారెడ్డి

రాయచోటిటౌన్, జూలై17(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఆయన రాయచోటి పట్టణంలోని కొత్తపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై అధ్యయనాన్ని డైట్ తరపున చేపట్టారు. గత సంవత్సరం 3వ తరగతిలో ఉన్న 20 మంది విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుగు, ఆంగ్లం, గణితంలో ఏ విధంగా ఉన్నాయో నమోదు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం వంటి కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా బోధన చేయడం ప్రధానమన్నారు. తెలుగు, ఆంగ్లం భాషల పీరియడ్‌లో అందమైన చేతి రాత వచ్చేలా ప్రతిరోజు సాధన చేయించాలన్నారు. గణిత బోధనలో తరగతి వారీగా పట్టికలపై మౌఖిక సాధనను చేపట్టాలన్నారు. కాలానికి అనుగుణంగా సాంకేతికతను జోడించి బోధన చేయడం ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటారన్నారు.ఇందుకోసం తరగతి వారీ చార్టులు, కథల పుస్తకాలు, డ్రా యింగ్, పెయింటింగ్ సామగ్రి, వర్క్ సీట్లు, వర్క్ బుక్కులు, పోస్టర్లు, క్రాఫ్ట్ వస్తువుల వంటి అభ్యసన సామగ్రిని ప్రతి విద్యార్థికి సమకూర్చాలన్నారు. నో బ్యాగ్ డే రోజు పేపర్ కటింగ్‌లు, డ్రాయింగ్, పాటలు, నృత్యం వంటి వినూత్న కార్యక్రమాల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.

జగన్ కల్లబొల్లి మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మరు

- రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి


మాట్లాడుతున్న టీడీపీ అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి

రాజంపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : ప్రెస్‌మీట్ పెట్టి కూటమి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ అవాక్కులు చవాక్కులు పేల్చుతున్న వైసీపీ నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటలను ప్రజలు నమ్మరని, 151 నుంచి 11 సీట్లకు పడేసినా అతనికి సిగ్గు లేదని రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం రాజంపేటలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లడుతూ తన ఐదేళ్ల పాలనలో లక్ష కోట్ల మద్యం స్కాంతో పాటు ఇసుక మాఫియా, మట్టి మాఫియా ఇలా అన్నిరకాల మాఫియాలు చేసి రాష్ట్రాన్ని లూటీ చేశారన్నారు. ప్రజలు తగిన బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేసినా బుద్ధి రాలేదన్నారు. జగన్ మాయమాటలు ఎవరూ నమ్మరని, ఎంపీ మిథున్‌రెడ్డి, ఇతర నేతల బెదిరింపులకు ఇక్కడ బెదిరేవారు ఎవరూ లేరన్నారు. జగన్‌ను ఎక్కడైనా ఎప్పుడైనా ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. వైసీపీ నేతల అంతు తేల్చడానికి సిద్ధమేనన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్పొరేట్ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, నాగిరెడ్డిపల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణ, ముద్దా ఆదిశేషారెడ్డి, లేబాక నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శీతల గంగమ్మ శోభాయాత్ర



శీతల గంగమ్మతల్లి సేవలో జనసేన నేత కృష్ణ... శీతలగంగమ్మను దర్శించుకున్న చమర్తి

సిద్దవటం, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : సిద్దవటం మండలం మాధవరం-1 పార్వతిపురం గ్రామంలో వెలసిన శీతల గంగమ్మ అమ్మవారి 22వ జాతర ఘనంగా జరిగింది. అమ్మవారి మూలవిరాట్ విగ్రహానికి శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో బుధవారం రాత్రి రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ పాల్గొని రూ.లక్ష విరాళం అందించారు. ఆయన్ను జనసేనపార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు రానివ్వకుండా వైసీపీ నాటకాలు కుట్రలు చేస్తున్నారన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ మహమ్మద్‌రఫి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

శీతల గంగమ్మకు టీడీపీ నేతల పూజలు

సిద్దవటం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాధవరం-1 పార్వతిపురం గ్రామంలో గురువారం శీతల గంగమ్మ జాతర సందర్భంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

విషజ్వరాలతో జనం విలవిల


ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న జ్వరపీడితులు

సిద్దవటం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): విషజ్వరాలతో పల్లె ప్రాంతాల ప్రజలు విలవిల్లాడుతున్నారు. గ్రామాల్లో అపరిశుభ్రత, కలుషిత తాగునీరు, దోమల బెడదతో విషజ్వరాలబారిన పడిన వారు సిద్దవటం ప్రభుత్వ వైద్యశాలకు చేరుతున్నారు. జ్యోతి, వంతాటిపల్లె, సిద్దవటం, బెటాలియన్ గ్రామాల నుంచి టైఫాయిడ్ వంటి విషజ్వరాలు సోకిన వారు మెరుగైన వైద్యసేవల కోసం కడప ప్రైవేటు వైద్యశాలకు తరలివెళ్లారు. ఇప్పటికైనా గ్రామాల్లో వైద్య సిబ్బంది పర్యటించి విష జ్వరాలపై తగు సలహాలు, సూచనలు అందించి గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరారు. విష జ్వరాలపై డాక్టర్ ప్రకాష్‌ను వివరణ కోరగా సిద్దవటం ప్రభుత్వ వైద్యశాలలో గత 20 రోజుల నుంచి జ్వరాల కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు కలుషిత కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వీరభద్రాలయ ఈవోగా అసిస్టెంట్ కమిషనర్ కస్తూరి


వీరభద్రాలయంలో వేచి ఉన్న అసిస్టెంట్ కమిషనర్ కస్తూరి

రాయచోటిటౌన్ , జూలై17(ఆంధ్రజ్యోతి): భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయ ఈవోగా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా కస్తూరిని నియమిస్తూ గురువారం దేవదాయ శాఖ ఉన్నతాధికారు లు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం శ్రీకాళహస్తి ఆలయ ఈవోగా పనిచేస్తున్న కస్తూరిని వీరభద్రస్వామి ఆలయ ఈవోగా నియమించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం వీరభద్రాలయ ఈవోగా బాధ్యతలు చేపట్టేందుకు వచ్చిన దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కస్తూరికి బాధ్యతలు అప్పగించాల్సిన ప్రస్తుత ఆలయ ఇన్‌చార్జి ఈవో డీవీ రమణారెడ్డి బాధ్యతలు అప్పగించకుండా వెళ్లిపోవడంతో కస్తూరి రాత్రి వరకు వీరభద్రాలయంలోని ఈవో కార్యాలయం వద్ద పడిగాపులు కాచి వెనుదిరిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. కాగా ప్రొద్దుటూరు ఈవోగా ఉన్న డీవీ రమణారెడ్డి రాయచోటి వీభద్రాలయం ఇన్‌చార్జి ఈవోగా అదనపు బాధ్యలు నిర్వహిస్తున్నారు. అయితే డీవీ రమణారెడ్డిపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే శ్రీకాళహస్తి ఈవోగా పనిచేస్తున్న అసిస్టెంట్ కమిషనర్ కస్తూరిని నియమించినట్లు తెలుస్తోంది. అయితే మరో ఆరు నెలల్లో పదవీ విరమణ చేపట్టనున్న కస్తూరి ఇక్కడ బాధ్యతలు చేపడితే గతంలో జరిగిన అక్రమాలు బయటికి వస్తాయన్న ఉద్దేశ్యంతోనే ఆమెకు చార్జి ఇవ్వకుండా రమణారెడ్డి వెళ్లిపోయాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంఘనపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటిటౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా గురువారం టీడీపీ అధిష్టానం మార్కెట్ కమిటీ చైర్మన్ల నియామకపు జాబితాను విడుదల చేసింది. ఇందులో భాగంగా రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా టీడీపీ సీనియర్ నేత, రాయచోటి మండల మాజీ ఉపాధ్యక్షుడు అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి నియమించింది. ఈయన రాయచోటి మండల పరిధిలోని శిబ్యాల గ్రామ నాయకుడిగా, మండల మాజీ ఉపాధ్యక్షుడిగా ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ఈ నేపథ్యంలో గత ఏడాది జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విజయానికి విశేషంగా కృషి చేశారు. అలాగే వైసీపీ హయాంలో శిబ్యాల గ్రామంలో ఒక వార్డుకు జరిగిన ఎన్నిల్లో కూడా టీడీపీ అభ్యర్థి గెలుపునకు సహకరించారు. దీంతో అధిష్టానం ఆయన్ను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించింది.

లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా షఫినాయక్


షఫినాయక్

లక్కిరెడ్డిపల్లె జూలై 17(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లెకు చెందిన షేక్ ఎస్ఎండీ డాక్టర్ షఫినాయక్ లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డ్ చైర్మర్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు అందినట్లు ఆయన తెలిపారు. ఇందుకు రాష్ట్ర రోడ్డు రవాణ యువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సహకారం మరువలేనిదన్నారు. 20 సంవత్సరాలుగా టీడీపీకి సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తనకు పదవి అందించిన సీఎం చంద్రబాబు, క్రీడాశాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి, మంత్రి సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, టీడీపీ మండల ఇన్‌చార్జ్ యనమల మదన్‌మోహన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల అవసరాలను కార్యకర్తలు గుర్తించాలి : ముక్కా


కరపత్రాలు పంపిణీ చేస్తున్న రూపానందరెడ్డి తదితరులు

పెనగలూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : ప్రజల అవసరాలను కార్యకర్తలు గుర్తించాలని కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి కార్యకర్తలను కోరారు. గురువారం ఆయన కొత్త సింగనమలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి యేడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఆయన వెంట బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొత్త బాలక్రిష్ణ, దాసరి దామోదర్‌నాయుడు, కె.సుదర్శన్‌చౌదరి, ఎస్.అమీరుల్లా, కేఎస్ఆర్ సింగారెడ్డిపల్లె మాజీ సర్పంచ్ లక్ష్మీనరసయ్య, సింగనమల సర్పంచ్ ఎర్రి శివయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి పుచ్చకాయల రవికుమార్, కె.కళాచంద్ర, ఎం.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్రానికి నష్టం కలిగించడానికే జగన్ కుట్ర'

రాయచోటిటౌన్, జూలై17(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకోవడానికి మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ పరిశీలకుడు గాజుల ఖాదర్‌బాషా పేర్కొన్నారు. గురువారం ఆయన రాయచోటి పట్టణంలోని 103వ పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో పాల్గొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి, వైసీపీ నేతలకు ఎంత సేపు శవ రాజకీయాలు చేయడం తప్ప మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అమావాస్య రెడ్డెయ్య, నాయకులు మంజునాథ్, రోఫా, అమీర్‌బాషా, హైదర్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

పశువుల సంతలో సౌకర్యాలు కల్పించండి

గాలివీడు, జూలై17(ఆంధ్రజ్యోతి): గొర్లు, మేకలను కొనుగోలు, అమ్మకాలు చేసే పశువుల సంతలో సౌకర్యాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన గాలివీడు మండల కేంద్రంలో వారపు సంత అయిన మూగజీవాల సంతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడులో ఉన్న మూగజీవాల సంతకు చుట్టుపక్కల మూడు జిల్లాల నుంచి అమ్మకాలకు, కొనుగోలుకు ఇక్కడికి మూగజీవాలను తీసుకొస్తారని తెలిపారు. వేల సంఖ్యలో అమ్మకాలు, కొనుగోలు జరిగే ఇలాంటి మూగజీవాల సంతలో కనీసం నీటి సౌకర్యం కూడా వాటికి కల్పించలేదని తెలిపారు. వర్షాలు, తీవ్ర ఎండల సమయాల్లో వాటి రక్షణకు గాను ఎలాంటి సదుపాయాలు లేవన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి


కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

రాయచోటి (కలెక్టరేట్), జూలై17 (ఆంధ్రజ్యోతి): రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గురువారం సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌కు సమస్యను వివరించారు. ఈ సందర్భంగా సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ 15 రోజులుగా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని తీవ్రమైన తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి అన్ని వార్డులకు శాశ్వత తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ నాయకుల పవన్, మహిళలు పాల్గొన్నారు.

సొంత నిధులతో నీరందించిన టీడీపీ నేత

రాయచోటిటౌన్, జూన్17(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె బాట పట్టడంతో మున్సిపాలిటిలోని పలు వార్డుల్లో ప్రజలు తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు. దీంతో పట్టణంలోని కొత్తపల్లి 7వ వార్డు ప్రజలు టీడీపీ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్. అతావుల్లాను కలిసి తాగునీరు సమస్యను తెలిపారు. దీంతో ఆయన తన సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా ఇంటింటికీ నీళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి జనసేన పార్టీ సమన్వయకర్త మహమ్మద్ అలీ, స్థానికులు స్థానికులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

చిన్నమండెం, జూలై17(ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని బ్రాహ్మణ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు నందుల నరేశ్‌శాస్త్రి పేర్కొన్నారు. ఆగస్టు 24వ తేదీన కడపలో బ్రాహ్మణ సమ్మేళనం, వివాహ పరిచయ వేదిక జరగనుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణులకు జరిగిన లబ్ధి, పెండింగ్‌లో ఉన్న సమస్యలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. సమకాలిక సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. తల్లిదండ్రుల పెళ్లి కాని పిల్లల వివరాలను ఆగస్టు 20వ తేదీ లోపు 9948664728, 9985620758కు వాట్సాప్ ద్వారా పంపాలని, పూర్తి వివరాలకు సంప్రదించాలని కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

పుల్లంపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పుల్లంపేట మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరుగుతుందని ఏవో శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జరిగిన అభివృద్ధి పనులపై సమీక్ష, సాగునీరు, విద్య, వైద్యం, ఉపాది హామీ, పక్కా గృహాలు తదితర వాటిపై చర్చించడం జరుగుతుందన్నారు. ఎంపీపీ అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు జరిగే ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

మోడల్ స్కూల్ హాస్టల్ తనిఖీ

పెనగలూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పెనగలూరు ఆదర్శ పాఠశాల హాస్టల్లో మధ్యాహ్నం విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని గురువారం ఎంపీడీవో విజయరావు, ఎంఈవో గిరివరదయ్య, ప్రత్యేక అధికారి తనిఖీ చేశారు. విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మరుగుదొడ్లను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. స్టోర్ రూములో తనిఖీ చేశారు. స్టోర్ రూము వద్ద హైజెనిక్ పరిశుభ్రత పాటించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. అనంతరం కంబాలకుంట వద్ద గల చెత్త సేకరణ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

ఓబులవారిపల్లెలో ఓ మోస్తారు వర్షం

ఓబులవారిపల్లె, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : ఓబులవారిపల్లె మండలంలో గురువారం ఓ మోస్తారు వర్షం కురిసింది. గత రెండు రోజుల నుంచి వర్షం పడే సూచనలు కనిపిస్తూ ఉన్నా గురువారం సాయంత్రం నుంచి పడుతుండడంతో నూతన పంటలకు దుక్కులు చేసుకున్న రైతుల మోహాల్లో ఆనందం కనిపిస్తుందని పలువురు సంతోషం వ్యక్తం చేశారు. తీవ్ర ఉక్కపోత తరుణంలో వర్షం కురవడంతో జనం కాస్త ఉపశమనం పొందినట్లైంది.

గ్రామ పంచాయతీ పురోగతి సూచిక 2.0పై శిక్షణ

సంబేపల్లె, జూలై17(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ పురోగతి సూచిక 2.0పై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ నిర్వహించినట్లు ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, పురోగతికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. గ్రామ పంచాయతీ ఆర్థిక ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన అంశాలపై సభ్యులకు తెలిపారు. మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కరీముల్లాబేగం, ఏపీఎం సంజీవరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రామాపురం: పంచాయతీ పురోగతిపై సచివాలయాల కార్యదర్శులు, సిబ్బందికి గురువారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో శిక్షణ ప్రారంభించారు. ఎంపీడీవో జాషువా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందినదిగా గుర్తింపు పొందాలంటే ముఖ్యంగా తొమ్మిది అంశాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఎంఈవో రామకృష్ణుడు, ఉపాధి హామీ ఏపీవో పెంచలయ్య, వెలుగు ఏపీఎం దేవయాని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత, కార్యదర్శులు నాగమణి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె: గ్రామ పంచాయతీల పురోగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో ఉషారాణి పేర్కొన్నారు. గురువారం పంచాయతీల పురోగతి సూచికపై అన్నిశాఖల అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ రెడ్డెన్న, ఎంఈవో చక్రేనాయక్ పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
రాజంపేట - A.C.O.: 99854 11312 | రాయచోటి - A.C.O. : 63006 38887 | రాయచోటి - S.R.: 99858 65573 | రైల్వేకోడూరు - S.R.: 98854 12462 | D.C.M. : 99854 11184

విషద్రావణం సేవించి వ్యక్తి ఆత్మహత్య


అమరనాథ్‌రెడ్డి

పెద్దమండ్యం, జూలై 17(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి మద్యంలో విషద్రావణం కలుపుకొని తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పెద్దమండ్యం మండలంలో జరిగింది. పోలీసులు, గ్రామ స్థుల కథనం మేరకు.. పెద్దమండ్యం మండలం సి.గొల్లపల్లి గ్రామ పంచాయతీ రెక్కల కొండకు చెందిన అమరనాథ్‌రెడ్డికి గుర్రంకొండ మండలం సంగసముద్రం గ్రామ పంచాయతీ యల్లంవారిపల్లికు చెందిన రెడ్డెమ్మతో పదిహేనేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు వున్నారు. మేస్త్రీ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబ పోషణ కొన్నేళ్లు సాఫీగా సాగింది. హైదరాబాదు, బెంగుళూరు పట్టణాల్లో మేస్త్రీ కూలీ పనులు చేశారు. రెండేళ్ల క్రితం మదనపల్లి తట్టివారిపల్లిలో వారు నివాసం వుంటున్నారు. ఈ క్రమంలో అమరనాథ్‌రెడ్డి మద్యానికి బానిసయ్యాడు. బుధవారం మధ్యాహ్నం స్వగ్రామమైన రెక్కలకొండ పల్లికు అమరనాథ్‌రెడ్డి (37) వచ్చాడు. అదే రోజు మధ్యాహ్నం మద్యంలో వాస్మోల్ కలుపుకొని తాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అతని అమ్మ సుబ్బలక్ష్మీని బెదిరించాడు. గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనంలో రాయచోటి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కడప రిమ్స్‌కు రెఫర్ చేశారు. ఆసుపత్రికి తరలించగా అదే రోజు సాయంత్రం 5 గంటలకు మృతి చెందాడు. మృతుడి భార్య రెడ్డమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

మహిళ మృతి...


వైష్ణవి (ఫైల్‌ఫొటో)

చిన్నమండెం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేశాపురం దేవళంపేటకు చెందిన దేరంగుల వైష్ణవి (22) బుధవారం సాయంత్రం విషద్రావణం తాగడంతో మెరుగైన చికిత్స కోసం కడపకు తీసుకెళ్లినట్లు తెలిపారు. గురువారం ఉదయం హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటూ మృతి చెందింది. ఈమె 20 రోజులు ముందు చిన్నమండెం పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి భర్త మీద కంప్లైంట్ ఇచ్చింది. వాళ్ల భర్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి కంప్లైంట్ ఇచ్చింది. ఎస్‌ఐ సుధాకర్ కౌన్సెలింగ్ ఇచ్చి పంపించాడని మృతురాలికి 18 నెలల పాప, ప్రస్తుతం ఆమె గర్భవతిగా ఉంది. వాళ్ల తల్లి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గడ్డివామికింద పడి ఇద్దరు..


మృతి చెందిన శ్రీరాములురెడ్డి, శంకర్‌రెడ్డి

రామసముద్రం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): వర్షానికి తడవకుండా ఉండడానికి ఓ ఇద్దరు వ్యక్తులు పొలంలోని ఓ గడ్డి వామి కిందకు వెళ్లగా వామి మీద పడడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. మృతుల కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. మండలంలోని నారిగానిపల్లెకు చెందిన శ్రీరాములురెడ్డి (70), ఆల్చిపల్లెకు చెందిన శంకర్‌రెడ్డిలు బుధవారం ఆంధ్ర-కర్ణాటక సరిహద్దులోని మామిడి తోట నుంచి వస్తుండగా ఒక్కసారిగా వర్షం ప్రారంభమైంది. వర్షానికి తడవకుండా ఉండేందుకు సమీపంలోని గంగాధర్ పొలంలో ఉన్న గడ్డివామి కిందకి వెళ్లారు. అదే సమయంలో గాలి వాన తాకిడికి గడ్డి వామి ఒక్కసారిగా కూలిపోయి శ్రీరాములురెడ్డి, శంకర్‌రెడ్డిలపై పడడంతో ఊపిరాడక వారు అక్కడికక్కడే మరణించారు. మృత్యువు వాన రూపంలో వచ్చి వృద్ధుల ఆయువు తీసిందని మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. రెండు గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

విద్యుత్ షాక్‌తో వృద్ధుడు...


మృతిచెందిన సుబ్రమణ్యం


నందలూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాటూరు గ్రామ పంచాయతీ ఎగువ కుమ్మర పల్లె గ్రామంలో గురువారం సాయంత్రం మారం సుబ్రమణ్యం(64) అనే వృద్ధుడు విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. మృతుని కుమారుడు మారం శంకరయ్య వివరాల మేరకు.. తన తండ్రి సాయంత్రం ఆరు గంటల సమయంలో బహిర్భూమికి వెళ్లి నీటితొట్టి వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగిలి షాక్‌కు గురై మృతిచెందినట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఐసీడీఎస్ 'కుక్కర్ల' కేసులో
సీడీపీవో రమాదేవికి ఊరట

కలికిరి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సంచలనం కలిగించిన ఐసీడీఎస్ ప్రెజర్ కుక్కర్ల కుంభకోణం కేసులో దోషులుగా తేలిన ముగ్గురు సీడీపీవోల్లో గతంలో లక్కిరెడ్డిపల్లెలో పనిచేసి, ప్రస్తుతం సీకేదిన్నె ప్రాజెక్టు సీడీపీవోగా ఉన్న రమాదేవికి ఊరట దక్కింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో వంట చేయడానికి ఉద్దేశించిన ప్రెజర్ కుక్కర్ల కొనుగోలులో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ప్రెస్టేజ్ బ్రాండు కాకుండా నాసిరకం కుక్కర్లు కొనుగోలు చేసి పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగానికి కొంతమంది సీడీపీవోలు పాల్పడిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి దాదాపు పదేళ్లుగా అనేక విచారణ దశలు దాటుకుని చివరకు అప్పట్లో కడప సీడీపీవోగా పనిచేసిన వి.అరుణకుమారి, లక్కిరెడ్డిపల్లె సీడీపీలో వి.రమాదేవి, సిద్దవటం సీడీపీవో పి.నిర్మలను దోషులుగా నిర్ధారిస్తూ ఈ ఏడాది ఏప్రిల్ 23 ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీని పైన అప్పటి లక్కిరెడ్డిపల్లె.. ప్రస్తుతం సీకే దిన్నె ప్రాజెక్టు సీడీపీవోగా పనిచేస్తున్న వి.రమాదేవి తాను నిర్దోషురాలంటూ గత నెల 19న ప్రభుత్వానికి అప్పీలు చేసుకుంది. లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టుకు సంబంధించి ప్రెస్టేజీ కంపెనీ బదులుగా నాసిరకానికి చెందిన 5 లీటర్లతో 337, 7.5 లీటర్లతో మరో 337 సరఫరా జరిగిన మాట వాస్తవమే అయినా తిరిగి నాసిరకం కుక్కర్ల బదులుగా ప్రెస్టేజీ కంపెనీ కుక్కర్లు తెప్పించినట్లు తన అప్పీలులో రమాదేవి పేర్కొంది. తాను జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారిగా పదోన్నతి పొందేందుకు అర్హురాలిగా వున్నానని, ప్రభుత్వం దోషిగా నిర్ధారించిన కారణంగా తనకు పదోన్నతి అవకాశం లేకుండా పోతుందని తెలుపుకుంది. దీంతో మానసిక వేదన తోపాటు, ఆర్థికంగా కూడా నష్టపోతానని విన్నవించింది. ఈ అప్పీలులోని పూర్వాపరాలను పరిశీలించిన ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఉత్తర్వును రద్దుపరిచి రమాదేవిని నిర్దోషిగా ప్రకటిస్తూ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అత్యాశకు పోయి మోసపోయారు

- అంకెల రాత పేరుతో బురిడీ...
- నమ్మిన పాపానికి నడిరోడ్డున పడ్డారు
- జిల్లాలో 5 వేల మందికి పైగా బాధితులు



రూ.3వేలు డిపాజిట్‌తో పొందిన మెంబర్‌షిప్ కార్డు

కురబలకోట, జూలై 17(ఆంధ్రజ్యోతి): మనిషికి ఉన్న అవసరాల మేరకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఆర్జించవచ్చనే అత్యాశకు పోయి మోసపోయారు. మనిషికి ఉన్న డబ్బు అవసరాలు ఎదుటి వారి మాయమాటలకు గుడ్డిగా నమ్మి సొమ్ములను పోగొట్టుకుంటున్నారు. నిత్యం ఇలాంటి మోసాలను తరచూ ఏదో ఒక చోట చూస్తూనే ఉన్నాం. కాగా ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్, వివిధ రకాల యాప్‌లలో మోసపోయిన వారిని మనం రకరకాల మాధ్యమాల ద్వారా చూస్తూనే ఉన్నాం. అయితే వాటికి భిన్నంగా కొంత మంది కొత్త అవతారమెత్తి కొత్త రకపు అక్రమ వసూళ్లు చేసి మోసానికి పాల్పడ్డారు. మనిషికి ఉన్న ఆశను ఆధారంగా చేసుకుని ఎలైట్ క్రీవ్స్ డేటా సొల్యూషన్స్ సంస్థ పేరుతో భారీ స్థాయిలో దోపిడీకి పాల్పడ్డ కొత్త రకం మోసం వెలుగులోకి వచ్చింది. ఈ సంస్థ ద్వారా అంకెల రాత పేరుతో అమాయక ప్రజలను బురిడీ కొట్టించి భారీస్థాయిలో డబ్బులు కాజేశారు. ఈ సంస్థ మోసాలు కురబలకోట మండలం అంగళ్లలో వెలుగు చూసింది. దీంతో జిల్లాలోని మదనపల్లె, పీలేరు, చింతామణి తదితర ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు బయటపడింది. గత కొద్ది రోజులు క్రితం కర్ణాటకకు చెందిన ఒక వ్యక్తి ఎలైట్ క్రీవ్స్ డేటా సొల్యూషన్స్ సంస్థను ఏర్పాటు చేశారు. అతడు బెంగళూరులో అక్కడే ఉంటూ కార్యకలాపాలను సాగిస్తున్నాడు. తన చేతికి మట్టి అంటకుండా స్థానికంగా ఉన్న కొంతమందికి ఆ సంస్థలో ఉద్యోగావకాశాలు కల్పించారు. స్థానికంగా మొబైల్ షాప్ నిర్వహించే దుకాణదారుడు, అతని సమీప బంధువు ఈ సంస్థను ఆ కార్యకలాపాలను చూసుకునేవారు.


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

రూ.3 వేలతో మెంబర్షిప్

ఈ సంస్థలో చేరేవారు ఒకసారి రూ.3వేలు చెల్లించి మెంబర్‌షిప్ పొందాల్సి ఉంటుంది. దానికి గానూ ఆ సంస్థలో పని చేసేవారు వారికి కొన్ని పేపర్లు ఇస్తారు. ఆ పేపర్లకు గానూ అదనంగా మరో 200 చెల్లించాల్సి ఉంటుంది. ఆ పేపర్లలో 10 నుంచి 30 వరకు అంకెలు రాస్తే రూ.15, 31-60 వరకు రాస్తే రూ.20, 61-80 వరకు రాస్తే రూ.25, 81-90వరకు రాస్తే రూ.30, 91-100 వరకు రాస్తే రూ.50 చెల్లిస్తారు. అలాగే కొన్ని సందర్భాల్లో 1001 నుంచి 1500 వరకు, 1501 నుంచి 2000 వరకు రాయాల్సి ఉంటుంది. మెంబర్‌షిప్ పొందిన వారికి 100 పేపర్లు ఇస్తారు. వీటిని పూర్తి చేస్తే రూ.5 వేలు చెల్లిస్తారు. అలా ఆశ పడి అంగళ్లు చుట్టుపక్కలకు చెందిన సుమారు 500 మందికి పైగా డిపాజిట్ చెల్లించి మెంబర్షిప్ పొందారు. మొదట్లో కొంతమంది అంకెలు రాసి తీసుకెళ్లిన పేపర్లకు డబ్బులు చెల్లించారు. అనంతరం ఏదో ఒక చిన్నచిన్న తప్పులను చూపుతూ డబ్బులు చెల్లించకుండా మోసం చేసేవారు. అంతేకాకుండా ఇందులో మెంబర్‌షిప్ పొందిన వారు తిరిగి ముగ్గురిని అందులో జాయిన్ చేపిస్తే వారికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున రూ.3వేలు చెల్లిస్తామని ఆశ చూపడంతో చైన్‌లింక్ స్కీమ్‌లా పాకింది. దీంతో కొంతమంది డబ్బులను సంపాదించడంతో వాళ్లే దీనిపై ప్రచారం చేశారు. దీంతో నమ్మి చాలా మంది ఈ స్కీమ్‌లో చేరారు. గత కొద్ది రోజులుగా తప్పుల పేరుతో డబ్బులు చెల్లించకుండా మోసానికి పాల్పడటంతో తాము మోసపోయామని బాధితులు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగు చూసింది. జిల్లా వ్యాప్తంగా 5 వేల మందికి పైగా ఈ సంస్థలో మెంబర్‌షిప్ పొందినట్లు పలువురు చెబుతున్నారు. కాగా ముదివేడు స్టేషన్ పరిధిలో ఇప్పటిదాకా 180 మంది దాకా బాధితులు ఫిర్యాదు చేయగా మరికొంతమంది గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయి. కాగా గురువారం రూరల్ సీఐ సత్యనారాయణ అంగళ్లలోని సంస్థ వద్దకు చేరుకుని విచారించి ఆ సంస్థకు సంబంధించిన పలు రకాల పత్రాలను తీసుకుని, అక్కడ పని చేస్తున్న సిబ్బందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఇలాంటి వాటిని నమ్మొద్దు

- దిలీప్‌కుమార్, ఎస్ఐ

డబ్బుల కోసం ఆశ చూపి నట్టేట ముంచేసే సంస్థలను నమ్మి మోసపోకండని ఎస్ఐ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిర్వాహకుడిపై కేసు నమోదు చేశాం. బాధితులకు న్యాయం చేసి ఆదుకుంటాం. అత్యాశకు పోయి మోసపోవద్దని ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే తమకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇంకా ఇలాంటి సంస్థలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

నిర్వాహకుడిపై కేసు నమోదు

మండలంలోని అంగళ్లు కదిరి రోడ్డులో నిర్వహిస్తున్న ఎలైట్ క్రీవ్స్ డేటా సొల్యూషన్స్ సంస్థ పేరుతో భారీ స్థాయిలో దోపిడీకి పాల్పడ్డ నిర్వాహకుడిపై ముదివేడు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే వీటికి సంబంధించి స్థానికంగా ఉన్న కొందరు ప్రోత్సాహంతో సంస్థలో మెంబర్‌షిప్ పొందామని వారిపై కేసులు నమోదు చేయకపోవడంతో పలు రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

పీలేరులోనూ 'అంకెల' బాధితులు

- రాత్రికి రాత్రే తిప్పేసిన బోర్డు

పీలేరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): అంగళ్లలో వెలుగుచూసిన ఎలైట్ క్రూస్ డేటా సొల్యూషన్స్ సంస్థ మోసాలు పీలేరులోనూ బయటపడ్డాయి. గడిచిన రెండు నెలలుగా ఆ సంస్థ పీలేరులోనూ తమ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలిసింది. పీలేరు మండలంతో పాటు పొరుగున ఉన్న కేవీపల్లె, కలికిరి, చిత్తూరు జిల్లా రొంపిచెర్ల, సదుం, తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలాలకు చెందిన సుమారు వేయి మంది ఆ సంస్థలో చేరడమే కాకుండా చైన్ లింక్ తరహాలో తమ స్నేహితులు, బంధువులను కూడా చేర్పినట్లు తెలిసింది. అంగళ్లు, కురబలకోట ప్రాంతానికి పలువురు తాము మోసపోయినట్లు గ్రహించి బుధవారం అక్కడి ఆ సంస్థ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టడం, పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో పీలేరులోని నిర్వాహకులు బుధవారం రాత్రి నుంచి తమ కార్యాలయం మూసివేశారు. అంగళ్ల ఘటన పత్రికల్లో రావడంతో పీలేరు ప్రాంత బాధితులు కూడా గురువారం ఉదయం పీలేరు కోటపల్లె క్రాసులోని ఆ సంస్థ కార్యాలయానికి చేరుకోగా తాళం వేసి ఉండడంతో తాము కూడా మోసపోయినట్లు గ్రహించారు. దీంతో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆ సంస్థ ప్రతినిధుల ఫోన్లు కూడా స్విచ్చాఫ్ వస్తుండడంతో చేసేది లేక పీలేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మధ్యతరగతి వారే అధికులు

ఎలైట్ క్రూస్ డేటా సొల్యూషన్స్ సంస్థ సాగించిన మోసంలో మధ్యతరగతి వారే అధికంగా ఉన్నారు. గృహిణులు, కళాశాల విద్యార్థినులు, చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్న వారు ఎక్కువ మంది ఉండగా పలు ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో అధ్యాపకులుగా పనిచేస్తున్న వారు కూడా మోసపోయినట్లు తెలుస్తోంది. దినవారీ స్టాకు రిజిష్టర్ మెయింటెన్స్ కోసం తాము అందించిన షీట్లలో అంకెలు నింపడమే ఉపాధి అని, వర్క్ ఫ్రం హోం తరహాలో ఇంటి పట్టునే ఉంటూ నెలకు రూ.15 వేల దాకా సంపాదించుకోవచ్చని నిర్వాహకులు నమ్మబలికారు. తమ సంస్థలో చేరేందుకు రూ.3050ల డిపాజిట్ చెల్లించాలని ప్రారంభంలో చెప్పిన నిర్వాహకులు ఆ తరువాత చైన్ మార్కెటింగ్‌కు తెరలేపారు. తమ సంస్థలో ఇతరులను చేర్పిస్తే చేర్పించిన వారికి రూ.వెయ్యి ఇన్సెంటివ్ ఇస్తామని చెప్పడంతో చాలా మంది తమ స్నేహితులు, బంధువులు, పొరుగు వారిని కూడా ఆ సంస్థలో చేర్పించారు. బుధవారం మధ్యాహ్నం కూడా కలికిరి ప్రాంతానికి చెందిన పలువురు మహిళలు తమ బంధువులను చేర్పించినట్లు సమాచారం. గురువారం ఉదయం ఆ కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో మోసపోయామని వారు లబోదిబోమంటున్నారు.


ఎలైట్ సంస్థ అందించిన కార్డులు చూపుతున్న మహిళలు

ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి(కలెక్టరేట్), జూలై17(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఆరు ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన నియోజకవర్గాల్లో భూమి కేటాయింపు జరగాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం అమరావతిలోని సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో పీ-4 పాజిటివ్ పీపుల్ పర్సెప్షన్, ఎంఎస్ఎంఈ పార్కులు, ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, తదితర అంశాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీ-4 కార్యక్రమంలో ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శలతో మ్యాప్ చేసే ప్రక్రియ జరుగుతోందని, జిల్లాలో గుర్తించబడిన బంగారు కుటుంబాల అవసరాల గుర్తింపు తదితర ప్రక్రియలను త్వరగా పూర్తి చేసి మ్యాప్ చేయాలన్నారు. జనాభా నిర్వహణపై ప్రభుత్వ విధానాలపై తయారు చేసేందుకు ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ బ్యాంకు చేయూతతో నిర్వహిస్తున్న ర్యాంప్ ప్రాజెక్టులో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ సేవలు పంచాయతీరాజ్ సేవలు, రేషన్ పంపిణీ, దీపం 2.0, ఏపీఎస్ఆర్టీసీ సేవలపై ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించుకొని ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సేవలు, ప్రభుత్వ పనులకు ఉపయోగకరంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జెన్ చాట్ బాట్ ప్రాజెక్టుకు సహకరించేలా చర్యలు చేపట్టాలని సీపీవోను ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డీఆర్‌వో మధుసూదన్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

నీటమునిగిన వ్యక్తి మృతదేహం లభ్యం


గాలింపు చర్యలు పరిశీలిస్తున్న సీఐ బాబు, నరేష్ (ఫైల్‌ఫొటో)

ఒంటిమిట్ట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సోమశిల బ్యాక్‌వాటర్‌లో నీటమునిగిన తోడేటి నరేష్ (29) మృతదేహం గురువారం ఉదయం లభ్యమైంది. మృతుని కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. మండలంలోని దవంతరంపల్లె గ్రామానికి చెందిన నరేష్ గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ ప్రాంతంలో గొర్రెలకు మేత తగ్గడంతో మండలంలోని సోమశిల బ్యాక్‌వాటర్ ప్రాంతమైన బందర్‌పల్లె గ్రామానికి మూడు రోజుల క్రితం గొర్రెలతో వెళ్లాడు. బుధవారం మధ్యాహ్నం తన గొర్రెలకు మందులు తాపించి చేతులు శుభ్రం చేసుకునేందుకు బ్యాక్‌వాటర్‌లోకి వెళ్లగా బుధవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు నీటమునిగిపోయాడు. ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గజ ఈతగాళ్లను రప్పించి వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం చీకటి పడడంతో గాలింపు చర్యలను నిలిపివేశారు. గురువారం సీఐ బాబు ఆధ్వర్యంలో తిరిగి గాలింపు చర్యలు చేపట్టారు. బ్యాక్‌వాటర్ మధ్యలో మృతదేహాన్ని కనుగొన్నారు. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం కడపకు తరలించారు. మృతునికి భార్య, 8 నెలల కుమార్తె ఉన్నారు. నరేష్ మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వ్యవసాయ ఏడీఏల బదిలీల్లో మార్పులు

కలికిరి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖ జరిగిన బదిలీల్లో పెద్ద ఎత్తున మార్పులు చేస్తూ గురువారం ప్రభుత్వం తాజా ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ జేడీఏ, డీడీఏ, ఏడీఏలను పెద్ద సంఖ్యలో బదిలీలు చేస్తూ ఆదేశాలిచ్చింది. అయితే అందులో ఒక జేడీఏ, నలుగురు డీడీఏలు, 24 మంది ఏడీఏల బదిలీల్లో మార్పులు చేస్తూ తాజాగా ఉత్తర్వులిచ్చింది. గతంలో నెల్లూరు జిల్లా శిక్షణ కేంద్రం నుంచి కడప ఏడీఏగా బదిలీ చేసిన ఏడీఏ జి.లక్ష్మీమాధవి ఉత్తర్వులను మార్చి తాజాగా ఉదయగిరి ఏడీఏగా బదిలీ చేశారు. బద్వేలు ఏడీఏగా బదిలీ అయిన కె.రామమోహన్‌రెడ్డిని ముద్దనూరు ఏడీఏగా, మైదుకూరుకు బదిలీ చేసిన వి.వెంకటసుబ్బయ్యను బద్వేలు ఏడీఏగా మార్చారు. వాల్మీకిపురానికి బదిలీ చేసిన కవితను చిత్తూరు జిల్లా నగరి ఏడీఏగా నియమించారు. అయితే వాల్మీకిపురానికి ఏడీఏగా ఎవరినీ నియమించలేదు. ఈ మేరకు వ్యవసాయ, సహకార శాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ మార్పుల జాబితాను ప్రకటించారు.

పోలీసులకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

రాజంపేట టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పోలీసుశాఖలో పనిచేస్తున్న ప్రతిఒక్కరూ ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని ఏఎస్పీ మనోజ్ రామ్‌నాథ్‌హెగ్డే పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్త్ క్యాంపులో పోలీసులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీవీఎన్ రాజు, డాక్టర్ అనిల్ పాల్గొన్నారు.

విగ్రహ ధ్వంసంపై ఎస్సీ కమిషన్ నోటీసు

- బాస్ అధినేత పీటీఎం శివప్రసాద్

మదనపల్లె, జూలై 17(ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం అంకిశెట్టిపల్లె సమీపంలోని బుద్ధునికొండలో బుద్ధుని విగ్రహం ధ్వంసం కేసులో జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ (ఎన్‌సీఎస్‌సీ) తీవ్రంగా పరిగణించిందని బాస్ అధినేత పీటీఎం శివప్రసాద్ పేర్కొన్నారు. ఈ నెల 11న భారతీయ అంబేడ్కర్ సేన(బాస్)తో కలసి సమతా సైనిక్‌దళ్ చేసిన ఫిర్యాదును పరిశీలించిన కమిషన్, గురువారం ఎస్పీకి నోటీసు జారీ చేసిందన్నారు. ఈ ఘటనపై సంపూర్ణ నివేదికను 30 రోజులలోపు సమర్పించాలని, లేదంటే ఆర్టికల్ 338 ప్రకారం కమిషన్‌కు కల్పించిన న్యాయ అధికారులు వినియోగించి సమన్లు జారీ చేసే అవకాశం ఉందని కమిషన్ నోటీసులో పేర్కొన్నట్లు శివప్రసాద్ వివరించారు. అలాగే బుద్ధునికొండలో జరిగింది కేవలం విగ్రహ ధ్వంసం మాత్రమే కాదని, ఇది బౌద్ధుల ఆధ్యాత్మిక గౌరవం మీద జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఇందులో సక్రమంగా స్పందించని, చర్యలు చేపట్టని పోలీసులపై కేసులు వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

డీమ్డ్ టు బీ విశ్వవిద్యాలయంగా మిట్స్ కళాశాల



మిట్స్ కళాశాల, (ఇన్‌సెట్లో) కరెస్పాండెంట్ విజయభాస్కర్ చౌదరి

కురబలకోట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగళ్లు సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) ఇంజనీరింగ్ కళాశాలకు భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ 1956 యుజీసీ చట్టంలోని సెక్షన్-3 ప్రకారం డీమ్డ్ టు బీ విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి తెలిపారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని కళాశాలలో ఆయన మాట్లాడుతూ రాయలసీమలోనే కేంద్ర ప్రభుత్వ తొలి డీమ్డ్ టు బీ విశ్వవిద్యాలయంగా అవకాశాన్ని సాధించామన్నారు. కళాశాలను 1998లో మదనపల్లె సమీపంలో ప్రారంభించి 2002లో కురబలకోట మండలం అంగళ్లు సమీపంలో 30 ఎకరాల సువిశాల ప్రాంగణంలో సొంత భవనంలో ప్రారంభించి విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని అత్యాధునిక సౌకర్యాలను కల్పించామన్నారు. కళాశాలకు నాక్ ఏ ప్లస్, అటానమస్, అక్రిడేషన్ గుర్తింపులు సాధించడంతో పాటుగా ప్రపంచ సహకారాలు, ఇంటర్ డిసిప్లినరి పరిశోధనలు, ఫలితాల ఆధారితలో విద్యా ప్రయాణంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపును సాధించామన్నారు. ఈ కొత్త హోదాలో మెరుగైన విద్యా ప్రమాణాలను అందివ్వడంతో పాటు అంతర్జాతీయ సంబంధాలను ఏర్పాటు చేసుకుని నూతన ఆవిష్కరణలను సృష్టించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ గుర్తింపు అధ్యాపకులు, విద్యార్థుల నిరంతర ప్రయత్నాలకు నిదర్శనమన్నారు. ప్రపంచస్థాయి అభ్యసన వాతావరణాన్ని పెంచి పరిశ్రమలకు తగ్గట్టుగా అవసరయ్యే గ్రాడ్యుయేట్‌లను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందివ్వడమే తమ ధ్యేయమన్నారు. కాగా కళాశాలలో దాదాపుగా 9 వేల మందికి పైగా విద్యనభ్యశిస్తున్నారన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో సీఎస్ఈ, ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఏఐఎంఎల్, డేటా సైన్స్ ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, సివిల్ కోర్సులు పీజీ నందు ఎంసీఏ, ఎంబీఏ, ఎంటెక్ నందు సీఎస్ఈ, విఎల్ఎస్ఐ అండ్ ఎంబెడెడ్ సిస్టమ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా కళాశాలకు డీమ్డ్ బిటు విశ్వవిద్యాలయంగా గుర్తింపు రావడంతో సంబరాలు చేసుకున్నారు.

చిచ్చరపిడుగు... ఈ బుడతడు

- పొట్టి వాడైనా.. మహా ఘటికుడు
- అనర్గళంగా ఆరుభాషలు మాట్లాడుతాడు..
- ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించాడు
- గూగుల్‌తో కలిసి పనిచేయడమే లక్ష్యం


చదువుకుంటున్న బుడతడు సనత్‌కుమార్

వేంపల్లె, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పొట్టివాళ్లు మహా గట్టివాళ్లు అంటారు. ఈ బాలుడి ఎత్తు రెండున్నర అడుగులు. నాలుగేళ్ల తర్వాత జన్యులోపం బయటపడింది. ఏళ్లు గడుస్తున్నా ఎదుగుదల లేకపోయింది. దీంతో ఆత్మన్యూనతా భావంతో బయటకు వెళ్లలేకపోయాడు. తల్లిదండ్రులు చదువుకుంటే భవిష్యత్తు ఉంటుందని హిత బోధ చేయడంతో ఈ బుడతడు చదువుపై ఆసక్తి పెంచుకున్నాడు. 10వ తరగతిలో 89 శాతం మార్కులతో పాసయ్యాడు. ఇప్పుడు ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించాడు. ఇక ఈ బాలుడికి అపార మేథస్సు ఉంది. అనర్గళంగా ఆరు భాషలు మాట్లాడగల డు. గూగుల్ సంస్థ ద్వారా అవార్డు పొంది స్కాలర్‌షిప్ తీసు కుంటున్నాడు. ఈ బుడతడి గురించిన ఆసక్తికర వివరాల్లోకి వెళితే...

అనంతపురం పట్టణానికి చెందిన లక్ష్మీప్రసాద్, పల్లవి క్యాటరింగ్ కూలీలుగా పనిచేస్తున్నారు. వీరికి సనత్‌కుమార్, హర్ష కుమారులు సంతానం. 2009లో సనత్‌కుమార్ జన్మించగా తర్వాత కొద్ది సంవత్స రాలకు హర్ష పుట్టాడు. సనత్‌కుమార్‌కు మూడు నాలుగేళ్ల వయస్సు వరకు శరీరంలో ఎదుగుదల ఉండేది. తర్వాత వయసు పైబడుతున్నా ఎదుగుదల లేక పోవడంతో డాక్టర్లను సంప్రదించగా.. జన్యులోపం వల్ల ఎదుగుదల లేదని చెప్పారు. దీంతో మొదట్లో ఆత్మన్యూనతా భావంతో ఇంటి నుంచి బయటకు వెళ్లేవాడు కాదు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుంద ధైర్యం చెప్పారు. దీంతో చదువుకునేందుకు ఆసక్తి కనబరిచాడు. ఇక సర్వశిక్ష అభియాన్ అధికారి రామ్ బాలుడిని ప్రోత్సాహించారు. దీంతో విజయవాడ సమీపంలోని పెనమలూరు వికలాంగ విభాగం పాఠశాలలో చదువుకున్నాడు. 10వ తరగతిలో 500/444 మార్కులు సాధించాడు. ఈ మార్కులతో ఇడుపుల పాయ ట్రిపుల్‌ఐటీలో సీటు లభించగా గురువారం జాయిన్ అయ్యాడు.


ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో తల్లిదండ్రులతో కలసి అడ్మిషన్ ఫైల్ అందుకుంటున్న సనత్‌కుమార్

అనర్గళంగా ఆరు భాషలు

ఈ బుడతడు మహా తెలివైన వాడు. అనర్గళంగా ఆరు భాషలు మాట్లాడగలడు. యూట్యూబ్ ద్వారా ఉర్దూ, హిందీ నేర్చుకు న్నాడు. తల్లి ద్వారా తెలుగు, ఇంగ్లీష్, కన్నడ, పూర్వీకులు మరాఠి అయినందున ఆ భాషను అనర్గళంగా మాట్లాడుతున్నాడు. ప్రస్తుతం ట్రిపుల్‌ఐటీలో చేరిన ఈ చిచ్చరపిడుగుకు మంచి భవిష్యత్తు ఉంటుందని అక్కడి అధికారులు తెలిపారు.

గూగుల్‌తో కలిసి పనిచేయడమే లక్ష్యం

సనత్‌కుమార్ 8వ తరగతి చదివే సమయంలో గూగుల్ ఆన్ లైన్‌లో పోటీ పరీక్షలో పాల్గొన్నాడు. ఢిల్లీకి వెళ్లి అవార్డుతో పాటు స్కాలర్‌షిప్ పొందాడు. ఇపుడు ట్రిపుల్ ఐటీలో చేరాడు. ట్రిపుల్ ఐటీలో వచ్చిన అవకాశంతో ఇంజనీరంగ్ పూర్తిచేసి గూగుల్ సంస్థతో కలిసి పనిచేయడమే లక్ష్యమని ఆ బుడతడు ఆంధ్రజ్యోతికి తెలిపారు.

బదిలీలు పొందిన ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే చెల్లించాలి


డీఈఓకు వినతిపత్రం సమర్పిస్తున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

కడప ఎడ్యుకేషన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల జరి గిన టీచర్ల బదిలీలలో పొజి షన్ ఐడీలు లేని కారణంగా బదిలీలు పొందిన సగం మంది టీచ ర్లకు జూన్ నెల వేతనాలు చెల్లించలేదని, వెంటనే ఆ జీతాలు చెల్లించ డానికి చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షుడు ఎ.శ్యామ్‌సుందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక డీఈవో కార్యాలయంలో గురువారం జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ జూన్ నెలలో జరిగిన బదిలీల్లో బది లీలు పొంది రిలీవర్లు రాని కారణంగా పాత పాఠశాలలోనే పనిచేస్తున్న ఉపా ధ్యాయులందరినీ వెంటనే రిలీవ్ చేసి నూతన పాఠశాలకు పంపించాలన్నారు. ఎంఈవో కార్యాలయాల్లో అనధికారికంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై, సంబంధిత ఎంఈ వోలపై చర్యలు తీసుకోవాలని కోరారు. పదో తరగతి మూల్యాంకన పరీక్షలు, మూల్యాంకన విధులలో పాల్గొన్న సిబ్బందికి వెంటనే పారితోషికం చెల్లించా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు ఖాదర్‌బాషా, శ్రీనివాసరెడ్డి, పూర్వ జిల్లా అధ్యక్షుడు గురయ్య, జిల్లా కౌన్సిలర్లు రామచంద్రారెడ్డి, నరసింహులు, గురయ్య, మణికుమార్ పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను విమర్శించే అర్హత సతీష్‌రెడ్డికి లేదు : ఎమ్మెల్సీ

పులివెందుల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను విమ ర్శించే అర్హత వైసీపీ నాయకుడు సతీష్‌రెడ్డికి లేదని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్సీ తన ఇంటి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడును, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను సతీష్‌రెడ్డి పదేపదే విమర్శిస్తున్నారన్నారు. విమర్శలు గుప్పించే ముందు మీస్థాయిని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈరోజు జగన్ మెప్పు కోసం పదేపదే విమర్శలు చేయడం అది మీకే చెల్లిందన్నారు. 2005లో వేల్పుల సింగిల్‌విండో ఎన్నికల సమయంలో జరిగిన కాల్పుల ఘటనను అప్పుడే మరచిపోయావా అని ఆయ న విమర్శించారు. అందుకు సంబంధించిన కేసులో ఇప్పటికి మేము కోర్టుల చుట్టూ తిరుగుతున్నామన్నారు. మార్కెట్‌యార్డు మాజీచైర్మన్ రాఘవరెడ్డి, టీడీపీ నాయకులు తొండూరు రమణారెడ్డి, మైసూరారెడ్డి పాల్గొన్నారు.

ముగ్గురు పీఆర్ ఇంజనీర్ల ఇంక్రిమెంట్లు కోత

- జమ్మలమడుగు సీసీ రోడ్ల నిర్మాణాల్లో అక్రమాల ఫలితం

కలికిరి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కడప జిల్లాలో ముగ్గురు పంచా యతీ రాజ్ ఇంజనీర్ల ఇంక్రిమెంట్లలో కోత విధిస్తూ ప్రభుత్వం గురువారం ఆదే శాలు జారీ చేసింది. జమ్మలమడుగు మండలం పెద్ద దండులూరు కొత్త ఎస్సీ కాలనీలో నిర్మించిన సీసీ రోడ్లలో కొలతలు, నాణ్యత విషయాల్లో తీవ్రమైన అక్రమాలు జరిగినట్లు ప్రభుత్వం నిర్ధారించింది. ఉపాధి హామీ పథకంలో మంజూరయిన ఈ సీసీ రోడ్ల పై అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు విజిలెన్స్ గుర్తించి 2017 ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. దీని పైన అప్పట్లో దీనిపై విచారణ నిర్వహించిన కడప పీఆర్ సర్కిల్ ఎస్ఈ అక్రమాలు వాస్తవమేనని పేర్కొంటూ నివేదిక అందజేశారు. అప్పట్లో మొత్తం రూ.7,50,980ల మేరకు అవినీతి జరిగినట్లు తేల్చా రు. మొదట్లో అక్రమాలకు కారకులుగా మొత్తం ఐదుగురు ఇంజనీ ర్లను బాధ్యులుగా గుర్తించారు. ఆ పైన ఇంజనీర్లు పంపుకున్న వివరణలు, సంజాయిషీల అనంతరం తాజాగా ముగ్గురు ఇంజి నీర్లను పూర్తి బాధ్యులుగా నిర్ధారిస్తూ ప్రభుత్వం వారి వార్షిక ఇంక్రిమెంట్లలో కోత విధించింది. అప్పటి జమ్మలమడుగు పంచాయతీ రాజ్ డీఈఈ (ప్రస్తుతం ప్రొద్దుటూరు డీఈఈ) టి.గోపాల్‌దాస్, జమ్మలమడుగు మండల ఇంజనీరింగ్ అధికారి కెస్.విజయభాస్కర్ రెడ్డి (ప్రస్తుతం జమ్మలమడుగు ఇన్‌చార్జీ డీఈఈ), జమ్మలమడుగు పీఆర్ఐ సబ్ డివిజన్ డీఈఈ పి.వెంకట రావు (ప్రస్తుతం కమలాపురం పీఆర్ఐ డీఈఈ)లను ఈ అక్ర మా ల్లో దోషులుగా నిర్ధారించి వార్షిక ఇంక్రిమెంట్లు కోత విధించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూ షణ్ కుమార్ ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

రెండు కార్లు పంటలు పండేలా సాగునీరిస్తాం..

- ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి



కేసీ కెనాల్‌కు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు, ప్రవహిస్తున్న నీరు

వల్లూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం రైతుల ప్రభు త్వమని, ప్రతి రైతు రెండు కార్లు పంటలు పండించేలా సాగునీరు అం దిస్తామని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆదినిమ్మాయపల్లె డ్యాం నుంచి కేసీ కెనాల్‌కు నీటిపారుదల శాఖ అధికారులు, రైతులతో కలిసి నీటిని వదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దూరదృష్టితో రైతుల కోసం కృషి చేస్తు న్నారన్నారు. ముఖ్యంగా కమలాపురం నియోజకవర్గంలో 13వేల ఎకరాలకు సాగు నీరందిస్తామని, అలాగే కేసీ కెనాల్ ద్వారా ఆయ కట్టు రైతులు సుమారు 7500 ఎకరాలకు పైగా పంటలు సాగ య్యేందుకు నీటిని అందిస్తున్నామని అన్నారు. కడపలో జరిగిన మహానాడులో జీఎన్ఎ స్ఎస్ కాల్వకు సంబంధించిన పనులు చేస్తే తమ నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని సీఎం చంద్రబాబునాయుడుకు తెలుపగా ఆయన పరిశీలించి వెయ్యి కోట్లకు పైగా నిధులు కేటాయిస్తామని భరోసా ఇచ్చారన్నారు. కేసీ కెనాల్ పూడికతీత పనుల కోసం దాదాపు కోటి రూపాయలకు పైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. రైతులు దిగులు చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఎకరాకు సాగునీరు అంది స్తామని తెలిపారు. కార్యక్రమంలో కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, కెసీ కెనాల్ డీఈ చిన్నపుల్లయ్య, ఏఈ గంగిరెడ్డి, వల్లూరు, చెన్నూరు మండల టీడీపీ అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రమణారెడ్డి, శంకర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, మదన్‌మో హన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, సుబ్బారెడ్డి, నాగసుబ్బారెడ్డి, శివారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వెనుకంజలో కడప, అనంతపురం జట్లు



చెన్నకేశవ, కిరణ్‌కుమార్, అలెన్‌లియో

కడప స్పోర్ట్స్, జులై 17 (ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న ఏసీఏ అండర్-16 మెన్ మల్టీడే (మూడురోజుల) క్రికెట్ టోర్నమెం టులో భాగంగా గురువారం రెండు వేర్వేరు జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి. అందులో తమ ప్రత్యర్థి జట్లపై కడప, అనంతపురం జట్లు వెనుకంజలో వున్నాయి. వివరాలిలా..

ఏసీఏ క్రికెట్ మైదానంలో కర్నూలు-కడప జట్ల మధ్య సాగుతున్న మ్యాచ్‌లో టాస్ నెగ్గిన కడప జట్టు ఫీల్డింగ్ ఎంచు కుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన కర్నూలు జట్టు మొదటి ఇన్నిం గ్స్‌లో 65.3 ఓవర్లలో 157 పరుగులకే కుప్పకూలింది. ఇందులో రుత్విక్‌కళ్యాణ్ 40 పరుగులు చేశారు. బౌలింగ్ విభాగంలో కడప జట్టు బౌలర్ చెన్నకేశవ 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమ యానికి 24 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 54 పరుగులు చేసింది. దీంతో కడప జట్టు మరో 103 పరుగుల వెనుకంజలో వుంది.

కేవోఆర్ఎం క్రికెట్ మైదానంలో నెల్లూరు-అనంతపురం జట్ల మధ్య సాగుతున్న మరో మ్యాచ్‌లో టాస్ నెగ్గిన నెల్లూరు జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగి 59.5 ఓవర్లలో 224 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందులో అలన్‌లియో 61 పరుగులు, సుశాంత్ 42 పరు గులు చేశారు. అనంతపురం బౌలర్ కిరణ్‌కుమార్ 5 వికెట్లు పడ గొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 34 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 93 పరుగులు చేసింది. దీంతో అనంతపురం జట్టు మరో 131 పరుగుల వెనుకంజలో వుంది.

అధిక వడ్డీలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

మదనపల్లెఅర్బన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): అధిక వడ్డీలతో రుణ దాతల ఒత్తిడి తట్టుకోలేక ఓ వ్యక్తి మదనపల్లె పట్టణంలో ఆత్మహత్యా యత్నానికి పాల్పడాడు. పోలీసుల కథనం మేరకు.. మదనపల్లె పట్టణం, వాల్మీకి వీధికి చెందిన నారాయణ కుమారుడు బాబు (55) అల్లనేరేడి కాయల మండీ నిర్వహిస్తున్నాడు. వ్యాపార నిమిత్తం పలువురి వద్ద అప్పులు చేశాడు. అధిక వడ్డీలు కట్టి, మరింత అప్పుల పాలవడంతో మనస్థాపం చెంది గురువారం పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వైద్యులు తిరు పతికి రెఫర్ చేశారు. ఈ మేరకు వన్‌టౌన్ సీఐ ఎరిషావలి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అప్పుల బాధ తాళలేక యువకుడు....

మదనపల్లె అర్బన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ తాళలేక యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. మదన పల్లె మండలం, బొమ్మనచెరువు గ్రామం పాశంవారిపల్లెకు చెందిన వెంకటరమణ కుమారుడు సురేష్ (34) అదే గ్రామానికి చెందిన జయన్న వద్ద వారం కంతులకు రూ.2 లక్షలు అప్పు చేశాడని, ఇందుకు నూటికి రూ.25 వడ్డీతో కొన్నాళ్లు చెల్లించాడని, మిగిలిన అప్పు కోసం తాను పండించిన వరిపంట నూరు బస్తాల ధాన్యాన్ని జయన్న తీసుకున్నాడని తెలిపారు. కనీసం పశుగ్రాసం కూడా మిగలనివ్వలేదన్నారు. అదే విధంగా గిరిజా, లక్ష్మీదేవి, హరిలు దాదా పు రూ.3 లక్షలు ఇప్పించారని, దీంతో అప్పులు ఎక్కువై గురువారం ఉదయం పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబసభ్యులు మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రెఫర్ చేశారు. ఈ మేరకు తాలుకా సీఐ కళా వెంకటరమణ కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భర్తను హత్య చేసిన కేసులో ఇరువురు అరెస్టు

కడప క్రైం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కడప నగరం ఎర్రముక్క పల్లెకు చెందిన సుబ్బరాయుడును హత్య చేసిన కేసులో అతడి భార్య హర్షిత, బావమరిది హరిక్రిష్ణను అరెస్టు చే సినట్లు వన్‌టౌన్ సీఐ రామక్రిష్ణ తెలిపారు. ఎర్రముక్కపల్లెకు చెందిన సుబ్బరాయు డు టైల్స్ పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. పదేళ్ల క్రితం అక్క కూతురు హర్షితను వివాహం చేసుకున్నాడు. సుబ్బరాయుడు మద్యం తాగి తరచూ భార్యతో గోడవ పడుతుండేవాడని, ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి గొడవ పడుతుండగా ఆమె తన అన్నతో కలిసి గట్టిగా తోయడంతో తలకు తీవ్ర గాయమై చనిపోయినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇరువురుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఒప్పంద అధ్యాపకుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

కడప ఎడ్యుకేషన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఈ ఏడాది ఏప్రిల్ 30 వరకు పనిచేసిన అర్హులైన ఒప్పంద అధ్యాపకులు 2025-26 విద్యా సంవత్సరానికి రెన్యువల్స్ కోసం ఈనెల 19వ తేదీలోపు పని చేస్తున్న సంబంధిత కళాశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆర్ట్సకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుతో పాటు సంబంధిత సర్టిఫికెట్లు, ఎస్ఎస్‌సీ ధ్రువీకరణపత్రం జతచేయాలని ఆయన కోరారు.

ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దండి

- రాజులగురువాయపల్లె నుంచే పీ4
- విద్యాభివృద్ధి బాధ్యత ప్రజలదే..
- జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్


విద్యార్థుల ప్రతిభను పరిశీలిస్తున్న డీఈవో షంషుద్దీన్

ముద్దనూరు జూలై 17 (ఆంధ్రజ్యోతి): రాజు లగురువాయపల్లె గ్రామ ప్రజలు విద్యార్థులు భవిష్యత్‌కు బంగారు బాట వేస్తున్నారని, కా న్వెంట్ రహిత గ్రామంగా ముందుకు సాగ డం ఎంతో శుభపరిణామమని జిల్లా విద్యా శాఖాధికారి షంషుద్దీన్ అన్నారు. సీఎం చం ద్రబాబునాయుడు ఆశయం పీ4 అనే ఆలోచ నకు రాజులగురువాయపల్లె నుంచే శ్రీకారం చుట్టడం పట్ల గ్రామ ప్రజలను ఆయన అభి నందించారు. పీ4 మార్పులో భాగంగా మం డల పరిధి రాజులగురువాయపల్లె ప్రాథమి క, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురు వారం డీఈవో సందర్శించారు. అందులో భా గంగా ముందుగా డిజిటల్ తరగతి గదులకు వెళ్లి పరిశీలించారు. విద్యార్థులకు కొన్ని ప్రశ్న లు వేశారు. పిల్లలు సమాధానం చెప్పడంతో అభినందించారు. తరువాత ఎస్ఎంసీ సభ్యు లు, పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావే శం నిర్వహించారు. అందులో భాగంగా ఆ యన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి ముందుకు రావ డం ఎంతో శుభపరిణామమన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పిల్లలు లేకమూతపడ్డ ప్రాథమిక పాఠశాల పునర్ ప్రారంభమయ్యి oదన్నారు. దీంట్లో గ్రామవాసి వెంకటరమణ, ఉపాధ్యాయుడు రవిశంకర్ కృషి ఉందన్నా రు. గ్రామ ప్రజలు పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా గ్రామం నుం చే కాకుండా చుట్టుప్రక్క గ్రామాల నుంచి కా న్వెంట్‌కు వెళ్లే పిల్లలను ప్రభుత్వ పాఠశాల బాట పట్టించారన్నారు. పిల్లలకు అన్ని వస తులు ప్రజల భాగస్వామ్యంతోనే చేపడుతు న్నారని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగల న్నారు. రాష్ట్రంలో మార్పునకు ఇక్కడ నుంచే రావాలన్నారు. గ్రామ వాసి పావణి స్వచ్ఛంద వలంటీర్‌గా విద్యార్థులకు విద్యాబోధన చేయ డం ఆనందదాయకమన్నారు. కేరళ రాష్ట్రంలో చాలా గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో పాఠశాలల బలోపేతం జరుగుతోందన్నారు. 9 నుంచి 4 గంటల వరకు పాఠశాల సమ యం ఉన్నప్పటికీ పిల్లల భవిష్యత్ కోసం ఉ పాధ్యాయులు అదనపు సమయం కేటాయి స్తారని తెలిపారు. ప్రస్తుతం ఉన్నత పాఠశా లలో 134 విద్యార్థులు, ప్రాథమిక పాఠశాల లో 20 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వి ద్యా కమిటీల పర్యవేక్షణ కూడా ఉండాలన్నా రు. కార్యక్రమంలో ఎంఈవో నాగేశ్వరనాయ క్, హెచ్ఎం దస్తగిరి, ఎస్ఎంసీ చైర్మన్ రా ముడు, కిరణ్‌కమార్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, పి ల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ... వ్యక్తి మృతి

పెండ్లిమర్రి, జులై 17 (ఆంధ్ర జ్యోతి): మండల పరిధిలోని యోగి వేమన యూని వర్శిటీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పాలగిరి వెంకట కాళీప్రసాద్ (54) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ మధుసూద న్‌రెడ్డి తెలిపారు. ప్రసాద్ తన స్వగ్రా మం నందిమండలం నుంచి బుధవా రం రాత్రి ద్విచక్రవాహనంపై కడ పకు వెలుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో అతని తల కు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో కడప రిమ్స్ ఆసు పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందా డు. మృతుడికి భార్య, ఒక కొడుకు, కూతురు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

పులివెందుల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): సింహాద్రిపురం మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన సాకే అమర్ నాథ్ (40) అనే రైతు అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువుల కథనం మేరకు వివరాల్లోకెళితే.... పంటల సాగుకోసం పలువురు ప్రైవేటు వ్యక్తుల వద్ద దాదాపు రూ.15లక్షల మేర అమర్‌నాథ్ అప్పులు చేశాడు. పంటలు సరిగా పండక పోవ డం, చేసిన అప్పులు తీరకపోవడంతో అప్పుల తెచ్చిన వారి దగ్గర నుంచి ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. దీంతో మనస్థాపం చెంది ఈనెల 9వ తేదీ విషద్రావణం తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పా డ్డాడు. వెంటనే పులివెందులలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. బాధితుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I,K.Rukmini Kumari, W/o Thulasi Ram Kanchu, residing at Krishnapuram Village, Katherapalle Post, Karvetinagar Mandal, Chittoor District, Andhra Pradesh - 517582. I submit that my daughter name is KANCHU SERMADHA (New Name) instead of K.SERMADHA (Old Name). This may please be noted for all future correspondence, if any.
AJT -1439

WANTED
ప్రైవేట్ స్కూల్స్ హెల్త్‌కేర్ ప్రాజెక్టు నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్ (M/F), నర్సింగ్ స్టాఫ్ (F), రిసెప్షనిస్ట్(F)గా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. తిరుపతి. సంప్ర:85559 11711
AJT -X

WANTED
JioPay మార్కెటింగ్ చేయుటకు ఫుల్‌టైం, పార్ట్‌టైం స్త్రీలు, పురుషులు కావలెను. సంప్రదించండి: 99088 80702, 76808 96999
AJT -239886

ఒకేషనల్ కోర్సులు
మంచి జాబ్ అవకాశం గల ఒకేషనల్ ANM/ MPHW (నర్సింగ్/ MLT/ డైరీసైన్స్ (లైవ్‌స్టాక్)/ అగ్రికల్చర్ కోర్సులు తిరుపతిలోని Dr. VBR ఒకేషనల్ కాలేజి నందు కలవు. స్కాలర్ షిప్ సదుపాయం కలదు. Q:10th పాస్, ఇంటర్ ఫెయిల్, సెల్: 81250 40004
AJT - 1434

PLOT FOR SALE
తిరుపతి ఎయిర్ బైపాస్‌రోడ్డు రోడ్డుకు 2వ ప్లాటు (రాస్ బిల్డింగ్ దగ్గర) 100 అంకణముల సెమి కమర్షియల్ ప్లాటు అమ్మబడును. వివరములకు సెల్: 95154 83527
AJT - 1430

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టు మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237913

CHANGE OF NAME
I MADASU SRINIVASA MOORTHY (old Name) S/o MADASU RAMACHANDRA, R/o NGGO 5, Agricultural Staff Quarters, Chandragiri Road, Tirupati Dt Ap.I Have Changed My Name As MADASU SREENIVASA MURTHY (New name)
AJC-245175

CHANGE OF NAME
I BHOOMIREDDY OBULA REDDY (old Name) S/o BHOOMIREDDY OBULA REDDY , R/o 4-1-775/2, Anjaneya Nagar, Badvel, Gopavaram, Ysr Dt Ap. I Have Changed My Name As BHOOMIREDDY OBUL REDDY (New name)
AJC-245175

CHANGE OF NAME
I. MUMMIREDDYGARI JYOSTHNA, W/o MUMMIREDDYGARI VIJAYA BHASKAR REDDY, R/at D.No.1-65, Adapareddypalli (V), Ramapuram, Ramachandrapuram (M), Tirupati Dist, A.P., do hereby declared that my son name was changed from MUMMIREDDYGARI ABHISHEK REDDY (Old Name) to MUMMIREDDYGARI ABHIRAM REDDY (New Name).
AJT -1443

CHANGE OF NAME
I, KONDA SUBRAHMANYAM REDDY (Old Name), S/o KONDA SESHU REDDY, R/at D.No. 6-12-6F, K.B. Layout, Tirupati Urban (M), Tirupati Dist, A.P-517501. Hereby declare that I have changed my name to KONDA SUBRAMANYAM REDDY (New Name). Henceforth, I shall be known as KONDA SUBRAMANYAM REDDY for all purposes.
AJT -1444

HOUSE FOR SALE
Building for sale, 33 ankanams G+1, Near hero Honda showroom Renigunta Road. Tirupathi. Ph.No: 95388 63401, 89195 18253
AJT -1440

RENT/ LEASE
RENTAL, SPACE AVAILABLE For COMMERCIAL GODOWN 2800Sft (80X34) Fire extinguisher & CCTV supervision available. Near Standard Fire work, Flipkart mart Backside, Near Old Enadu Press, Bismullah Nagar, Renigunta. If interested Please Call: 90523 98044.
AJT -1436

HEALTH CARE
శ్రీవిష్ణు చిన్న పిల్లల హాస్పిటల్: Dr.K.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex.Senior Resident, RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డల & చిన్నపిల్లల వైద్యనిపుణులు 24x7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ పక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ తిరుపతి. సంప్ర: 63035 53359
AJT - 1429

CHANGE OF NAME
I, MUNUSAMY KRISHNAN (old Name) S/o THIRUTHANI MUNUSAMY CHETTY, R/o 479, Balaji Nagar, Tirumala, Tirupati Dt Ap. I Have Changed My Name & Sur Name As THIRUTHANI KRISHNAIAH CHETTY (New name
AJC-245175

CHANGE OF NAME
I, CHINTAREDDY ISHAN SIVARAMI REDDY (old Name) S/o CHINTAREDDY SIVARAMI REDDY, R/o Nagiripadu, Chitvel, Annamayya Dt AP. I Have Changed My Name As CHINTAREDDY ISHAN (New name)
AJC-245175

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా పంపించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

బసినికొండ-2లో అంధకారం

మదనపల్లె, జూలై 17(ఆంధ్రజ్యోతి): బసినికొండ-2 పంచాయతీలో వీధిలైట్లు వెలగక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మదనపల్లె-నిమ్మనపల్లె రహదారి వెంట రామచార్లరోడ్డు వెంబడి అంధకారం నెలకొంది. రామచార్లపల్లె, గంగన్నగారిపల్లె, మొరవపల్లె, కురవపల్లె, గంగన్నవారిపల్లె హరిజనవాడ ప్రజలు నిత్యం పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారు. మరీముఖ్యంగా పాఠశాల, ట్యూషన్లకు వెళ్లే విద్యార్థులు రాత్రి 8గంటల వరకూ ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై వెళ్తుంటారు. రాత్రి ఏడు గంటలు దాటితే అంధకారం నెలకొంటోంది. బైపాస్‌రోడ్డులోని నాలుగురోడ్ల కూడలి నుంచి రామచార్లపల్లె వరకూ రోడ్డు వెంబడి విద్యుత్తు స్తంభాలు ఉన్నాయి. వాటికి లైట్లు ఉన్నా నెలన్నర రోజులుగా వెలగడం లేదు. దీనిపై స్థానికు డీపీఓ, డీఎల్‌పీఓ, స్థానిక పంచాయతీ సెక్రటరీకి ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని స్థానికులు వాపోతున్నారు.

వైభవంగా ప్రేమ ప్రవాహిని రథయాత్ర



వాల్మీకిపురంలో సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం

వాల్మీకిపురం, జూలై 17(ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాల సందర్భంగా భగవాన్ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర నిర్వహించారు. పురవీధుల్లో ఉదయం 8గంటలకు మంగళవాయిద్యాలు, కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ రథయాత్ర కన్నుల పండువగా సాగింది. పట్టణ ప్రజలు రథంలోని సత్యసాయి నాథుడికి పూజలు నిర్వహించి స్వాగతం పలికారు. స్థానిక సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో మహిళలు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. సాయిబాబా రథం వద్ద కొబ్బరి కాయలు, కర్పూరాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటా సాయినాథుని తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ పర్యటన



బూర్లపల్లె గ్రామస్తులతో కేంద్ర బృందం

పెద్దతిప్పసముద్రం జూలై 17 (ఆంధ్రజ్యోతి): బూర్లపల్లెలో గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా కేంద్ర బృంద సభ్యులు రాజేష్, ఆంజనేయులు గ్రామాన్ని సందర్శించారు. గ్రామాల్లో పారిశుధ్యం, మురుగునీటి నిర్వహణ, స్థానిక చెత్త సంపద కేంద్రాల్లో తడి, పొడి చెత్త నిర్వహణ, కంపోస్ట్‌ఎరువుల తయారీ, మరుగుదొడ్ల వినియోగంపై గ్రామస్తులతో చర్చించారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలు, పాఠశాలల్లోని మరుగుదొడ్లు, సామూహిక మరుగుదొడ్ల వినియోగం, గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణపై గ్రామంలో సర్వే నిర్వహించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలకు ర్యాంకులు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ మోహన్‌ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి కృష్ణప్రసాద్, స్థానిక టీడీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ' పరిశీలన

పీలేరు రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): దొడ్డిపల్లె పంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణను కేంద్ర బృందం సభ్యులు దామోదరం, మద్దిలేటి పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, కేంద్ర పథకాల అమలుపై గ్రామస్తులతో వివరాలు సేకరించారు. దామోదర్ మాట్లాడుతూ సర్వే నిర్వహించి ఆయా గ్రామ పంచాయతీలకు గ్రేడింగ్ ఇస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు ఇస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని వివరించారు. పంచాయతీ కార్యదర్శి సిగ్బతుల్లా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మునీర, వేల్ఫేర్ అసిస్టెంట్ అరుణ ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మిశ్రమ పంటలతో అధిక ఆదాయం



అయ్యవారిపల్లెలో డ్రై వరి నాటుతున్న మహిళా రైతులు

వాల్మీకిపురం, జూలై 17(ఆంధ్రజ్యోతి): డ్రై వరి జీవన సాగు అని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటమోహన్ అన్నారు. ఆయన మార్గదర్శకత్వంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా అయ్యవారిపల్లెలో డ్రై వరి ఆధారంగా మిశ్రమ పంటల సాగు చేపట్టారు. ఈ ప్రయోగం ద్వారా 20సెంట్ల భూమిలో వరి, టమోటా, మిరప, ఉల్లి, బంతిపూలు, తదితర కూరగాయలు, ఆకుకూరలు వంటి 20 రకాల పంటలను మిశ్రమ సాగు చేశారు. డ్రై వరి పద్ధతి ద్వారా తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధ్యమవుతుందని ఈ విధానం ద్వారా వ్యవసాయ ఖర్చులు తగ్గుతూ ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు సాధ్యమవుతాయన్నారు. వర్షాధార మండలాల్లో రైతులకు డ్రై వరి సాగు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి స్వాతి, రెడ్డెయ్య, మాస్టర్ ట్రైనర్ సుబ్బరామయ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సాహితి, రైతులు పాల్గొన్నారు.


అస్థిత్వ ఉద్యమాలకు కారంచేడు ఘటన స్ఫూర్తి



అమర వీరులకు నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నేతలు

పీలేరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అస్థిత్వ ఉద్యమాలకు కారంచేడు ఘటన, తదనంతరం జరిగిన పోరాటం స్ఫూర్తిగా నిలిచిందని ప్రజాసంఘాల, దళిత సంఘాల నేతలు అన్నారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో గురువారం కారంచేడు అమరవీరుల 40వ సంస్మరణ సభలో 'బాస్' నేతలు పాలకుంట శ్రీనివాసులు, ముల్లంగి కృష్ణయ్య, మాలమహానాడు నేతలు ధరణీ కుమార్, ఎంఆర్‌పీఎస్ ఇన్‌చార్జ్ గండికోట వెంకటేశ్, బీసీ నేత ఎద్దుల మహేశ్ మాట్లాడారు. అనంతరం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. ఎంఆర్‌పీఎస్ నేతలు వెంకటరమణ, కప్పరం చంద్రయ్య, రాచపల్లె వెంకటరమణ, విజయ భాస్కర, రెడ్డికుమార్, రాజేశ్, నరసింహ, బీసీ, మైనారిటీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్‌గా శివరామ్



మదనపల్లె టౌన్, జూలై 17(ఆంధ్రజ్యోతి): మదనపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జనసేన నేత జంగాల శివరామ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా వున్న 66 వ్యవసాయ మార్కెట్ కమిటీ లకు చైర్మన్‌ల పేర్లను ప్రకటించింది. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలోనే అతి పెద్ద మార్కెట్ కమిటీ మదనపల్లెకు జనసేన నేత శివరామ్ పేరును ప్రకటించింది.

పురోగతి కోసం ప్రణాళికలు తప్పనిసరి

మెరుగైన జీవనోపాధి కల్పించాలి ● రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ యోజన శిక్షణలో అధికారులు

కలికిరి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీలను పురోభివృద్ధి వైపు నడిపించాలంటే ప్రణాళికాబద్ధమైన పరిపాలన అవసరమని ఎంపీడీఓ భానుమూర్తి రావు తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీల పురోగతి సూచికలపై నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లో సుస్థిర అభివృద్ధిని సాధించాలని కోరారు. లక్ష్యాలు నిర్దేశించుకుని ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వర్క్‌షాపులో అందజేస్తున్న శిక్షణ, మార్గదర్శకాలను అమలు చేయడానికి పంచాయతీ స్థాయిలో చిత్తశుద్ధితో కూడిన కార్యాచరణ అవసరమన్నారు. 2030 నాటి గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధించాలని కోరారు. ప్రభుత్వం అందజేసిన పురోగతి సూచిక 2.0 ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఈ వర్క్‌షాపులో డిప్యూటీ ఎంపీడీఓ మహ్మద్ రియాజుద్దీన్, ఏఓ సురేంద్రబాబు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్రణాళికను సిద్ధం చేయండి

గుర్రంకొండ, జూలై 17(ఆంధ్రజ్యోతి): పంచాయతీలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలని ఈఓ దివాకర్‌రెడ్డి అన్నారు. పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మురికి కాల్వలు, తాగునీటి, సీసీ రోడ్ల పనులను గుర్తించాలన్నారు. పంచాయతీల అభివృద్ధి పథంలో పయనించేలా ప్రణాళికను తయారు చేయాలని తెలిపారు. ఏపీఎం రజనీకుమారి, ఏపీఓ జయరామిరెడ్డి పాల్గొన్నారు.

జీవనోపాధి కల్పించాలి

నిమ్మనపల్లి, జూలై 17(ఆంధ్రజ్యోతి): ప్రజలకు పేదరికం లేని మెరుగైన జీవనోపాధి కల్పించాలని ఎంపీడీఓ రమేష్ పేర్కొన్నారు. కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పంచాయతీల పురోగతిపై వెర్షన్ 2.0 గురించి శిక్షణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పేదరికంలేని ఆరోగ్య మైన వసతులు, తాగునీరు, బాలిక లు మహిళలతో స్నేహ పూర్వకం, స్వయం ఉపాధి, సామాజిక న్యాయం, భద్రత, సుపరిపాలన చేపట్టాలన్నారు. దాదాపు 161 సూచికల ఫ్రేమ్ వర్కు నిర్వర్తించుటకు శిక్షణకు ఇచ్చారు. డిప్యూటీ ఎంపీడీఓ బాలరాజు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే పురోగతి సాధ్యం



మాట్లాడుతున్న డీవైఈఓ లోకేశ్వర్ రెడ్డి

పీలేరు రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): సమష్టి కృషితోనే పంచాయతీల పురోగతి సాధ్యమౌతుందని పలువురు అధికారులు తెలిపారు. పీలేరు మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ యోజనలో ఒకరోజు శిక్షణ నిర్వహించారు. 2030 నాటికి పంచాయతీలు పురోగతి సాధించాలంటే అన్ని శాఖల సమన్వయంతో ముందుకెళితేనే లక్ష్యం సాధించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. అభివృద్ధి ప్రణాళికలు ఆచరణకు సాధ్యమయ్యేలా ఉండాలని అభిప్రాయపడ్డారు. నిర్ధేశిత లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో 17 గోల్స్ సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. మదనపల్లె డీవైఈఓ లోకేశ్వర్ రెడ్డి, సీడీపీఓ కమలమ్మ, ఏఓ రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, ఏఓ రమాదేవి, అధికారులు, కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ

పెద్దతిప్పసముద్రం జూలై 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు పంచాయతీ పురోగతి 2.ఓపై శిక్షణ నిర్వహించినట్లు ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్, తహసీల్దార్ శ్రీరాములు నాయక్ తెలిపారు. పంచాయతీ పురోగతి సూచిక 2ఓ ఫైనాన్షియల్ ఇయర్ 2023-24 లో భాగంగా 2025-26 ఫైనాన్షియల్ ఇయర్‌కి సంబంధించి పంచాయతీల పురోగతి ప్రణాళికలను తయారు చేసుకునేలా వారికి ఒక రోజు శిక్షణ అందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అదాలత్‌కు స్పందన కరువు

పీలేరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): ఏపీట్రాన్స్‌కో ఈఈ కార్యాలయంలో గురువారం జరిగిన ప్రత్యేక విద్యుత్ అదాలత్‌కు స్పందన కరువైంది. పరిష్కారం కోసం అదాలత్ దృష్టికి ఒక్క సమస్య కూడా రాకపోవడం గమనార్హం. దీంతో అధికారులు చేసేదిలేక నిర్ణీత సమయం వరకు వేచి ఉండి వెనుదిరగాల్సి వచ్చింది. విద్యు త్ అదాలత్ చైర్మన్‌గా విశ్రాంత న్యాయమూర్తి వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి, సభ్యులుగా మధుకుమార్, విజయలక్ష్మి వ్యవహరించారు.

తాగునీటి సమస్య తీర్చాలి



ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న నేతలు, ప్రజలు

కలకడ, జూలై 17(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మకాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను తీర్చాలని సీపీఐ కార్యవర్గ సభ్యుడు సాంబశివ, టి.వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కాలనీ ప్రజలతో కలిసి ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసిన వారు మాట్లాడుతూ రెండు నెలలుగా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నట్లు తెలిపారు. స్థానికులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి వీధి కుళాయిల ఏర్పాటుతో మురికి కాల్వలు నిర్మించాలని కోరుతూ డిప్యూటీ ఎంపీడీఓ ప్రతాప్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నరసింహులు, జలాలుద్దీన్, సూరజ్ పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

తంబళ్లపల్లె, జూలై 17(ఆంధ్రజ్యోతి): సైబర్ మోసాలపై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని తంబళ్లపల్లె ఇండియన్ బ్యాంకు మేనేజరు ప్రవీణ్ అన్నారు. గురువారం స్థానిక ఇండియన్ బ్యాంకులో ఖాతాదారులకు ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు ప్రతినిధులమంటూ అపరిచితుల నుంచి వచ్చే మేసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే సందేహాస్పద మేసేజ్‌లు, ఇ మెయిల్ లింక్‌లను క్లిక్ చేయకూడదన్నారు. ఖాతాదారులు అకౌంట్ నంబర్లు, పాస్‌వర్డులు, పిన్‌నంబర్లను ఇతరులకు తెలపొద్దని సూచించారు.

ఎరువుల దుకాణాలపై స్పెషల్ టాస్క్‌ఫోర్స్ దాడులు



ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ములకలచెరువు, జూలై 17(ఆంధ్రజ్యోతి): ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల దుకాణాలపై స్పెషల్ టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. తిరుపతి స్పెషల్ టాస్క్‌ఫోర్స్ అధికారులు ఎల్లప్ప, చంద్రశేఖర్ రికార్డులు, బిల్లులు, నిల్వ, స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. అలాగే పురుగుల మందులు, ఎరువుల గొడౌన్‌లలో తనిఖీ చేపట్టారు. నాణ్యత లేని ఎరువులు, విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి దుకాణం ముందు ఖచ్చితంగా స్టాక్ బోర్డు ఉండాలన్నారు. అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు అమ్మితే చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీల్లో ఏవో ప్రవంతి, టెక్నికల్ ఏవో పవన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ ఉన్న స్టాకు సీజ్

బి.కొత్తకోట/కురబలకోట, జూలై 17(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు ఎరువులు క్రిమిసంహారక మందుల షాపులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. స్టాకు రిజిస్టర్లు, బిల్లులు, మందులు ఎరువుల బస్తాల నిల్వలపై పరిశీలనలు చేశారు. బెంగళూరు రోడ్డులోని బాలాజీ ఆగ్రోసీడ్స్, రంగసముద్రం రోడ్డులోని శ్రీకృష్ణా సీడ్స్ దుకాణాల్లో రికార్డులు లేకుండా అక్రమంగా నిల్వ వున్న రూ.1.51 లక్షల స్టాకును సీజ్‌చేసి అమ్మకాలను నిలుపుదల చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్, స్పెషల్ స్క్వాడ్ ఏడీఏ యల్లప్ప, పవన్‌కుమార్, ఏఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు. కురబలకోట మండలంలోని అంగళ్ళులో ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీ చేపట్టారు. స్థానిక మహాలక్ష్మి ఫర్టిలైజర్ దుకాణంలో డీలరు లైసెన్స్, ఇన్‌వాయిస్, గోడౌన్ స్టాక్, ఎరువులు, మందులు తనిఖీ చేశారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వాల్మీకిపురం, జూలై 17(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతపర్తి పీహెచ్‌సీ వైద్యాధికారి జులేఖాబేగం పేర్కొన్నారు. గురువారం ఇట్లంవారిపల్లెలో నిర్వహించిన 104 సేవల్లో భాగంగా ప్రజలకు వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్య చికిత్సను తెలియజేశారు. కాలానుగుణంగా వ్యాప్తి చెందే డెంగ్యూ, మలేరియా, అతిసార వంటి జబ్బులపై కరపత్రాలు పంపిణీ చేశారు. డాక్టర్ మాట్లాడుతూ తాగే నీటిని కాచి చల్లార్చి తాగాలని పరిసరాల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, అలవర్చుకోవాలన్నారు. అనంతరం ప్రజలకు వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేశారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహ్మద్‌రఫీ, వైద్య సిబ్బంది రాణి, ఆశా వర్కర్లు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఐటీఐ ప్రాక్టికల్స్

తంబళ్లపల్లె, జూలై 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఐటీఐలో మొదటి ఏడాది ఐటీఐ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరిగినట్లు చీఫ్ ఎగ్జామినర్ నాగరాజు తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, సివిల్ ట్రేడ్లలో 58 మంది విద్యార్థులకు 55 మంది హాజరైనట్లు తెలిపారు. ఎగ్జామినర్లు వెంకట్రమణ, అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించినట్లు తెలిపారు. ద్వితీయ ఏడాది విద్యార్థులకు ప్రాక్టికల్స్ సోమవారం నిర్వహించనున్నట్లు టీఓ నాగరాజు తెలిపారు.

కష్టించిన వారికే పార్టీ పదవులు

జనసేన నేత రామ్‌దాస్‌చౌదరి



పార్టీశ్రేణులతో మాట్లాడుతున్న జనసేన నేత గంగారపు రామ్‌దాస్‌చౌదరి

మదనపల్లె, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పార్టీలో కష్టపడి పని చేసిన వారికే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అవకాశం ఉంటుందని జనసేన రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామ్‌దాస్‌చౌదరి అన్నారు. స్థానిక కమ్మవీధిలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని పార్టీశ్రేణులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని సూచించారు. పార్టీలో చురుగ్గా పనిచేసే వారి సూచనల మేరకే గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల్లో అవకాశం ఉంటుందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, పార్టీ నేతలు అడపా సురేంద్ర, సనావుల్లా, గజ్జల రెడ్డెప్ప, గ్రానైట్ బాబు, ప్రదీప్ సింగ్, చాకలి విశ్వనాథ్, లక్ష్మీపతి, చంద్రశేఖర్, పవన్, శంకర్, గోపాల కృష్ణ, కిరణ్‌కుమార్‌రెడ్డి, పురం నగేష్, షేక్ పాజిల్, జి.లోకేష్, వి.నాగరాజు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూతపై అలసత్వం తగదు : ఎంఈఓ

రామసముద్రం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక చేయూతపై ఉపాధ్యాయులు అలసత్వం వహించరాదని ఎంఈఓ హేమలత అన్నారు. పెద్దకు రప్పల్లె ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి విద్యార్థినికి 'తల్లికి వందనం' అందలేదని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంఈఓ పాఠశాలను సందర్శించారు. ఎంఈఓ 2 ఆంజనేయులు, సీఆర్‌పీ దామోదర్, ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తంబళ్ళపల్లెపై చంద్రబాబు ప్రత్యేక చొరవ

ములకలచెరువు, జూలై 17(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం 36 మందికి రూ.20లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. తంబళపల్లె మండల అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కేవీ రమణ, నేతలు కట్టా హరినాథ్, ఫాస్టర్ శ్రీనివాసులు, దూలం నీలకంఠారెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయం

కురబలకోట, జూలై 17(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయమని తంబళ్ళపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి గురువారం పేర్కొన్నారు. అంగళ్ళు, పోరెడ్డివారిపల్లె, ఆర్‌అండ్‌బీ కాలనీ తదిర గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ మల్లికార్జుననాయడు, తిమ్మరాయుడు, సీతారాం, రమణ, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం

వాల్మీకిపురం, జూలై 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సుపరిపాలన సీఎం నారా చంద్రబాబుతోనే సాధ్యమని రాజంపేట పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటరమణ పేర్కొన్నారు. ఎన్టీఆర్ కాలనీలో సుపరిపాలన తొలిఅడుగులో భాగంగా ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తూ ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కోసూరి చంద్రమౌళి, యూనిట్ ఇన్‌ఛార్జి రెడ్డిరామ్, తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మరంగా సుపరిపాలన-తొలి అడుగు

కలికిరి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలో సుపరిపాలన-తొలి అడుగు ఇంటింటి కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ద్వితీయ శ్రేణి నేతలు అన్ని పంచాయతీల్లోనూ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. గుట్టపాలెం, మేడికుర్తి, మునేళ్ళపల్లె, సంద్రావారిపల్లె, గుండ్లూరు, పల్లవోలు, మహల్, అద్దవారిపల్లె తదితర చోట్ల గురువారం నేతలు కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. యూనిట్ ఇన్‌చార్జ్ సురేష్‌కుమార్ రెడ్డి, సంఘం అధ్యక్షుడు పూర్ణచంద్ర, బూత్ ఇన్‌చార్జ్ గౌస్, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు నాణ్యమైన భోజనం వడ్డించాలి

గుర్రంకొండ, జూలై 17(ఆంధ్రజ్యోతి): హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందజేయాలని ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి వార్డెన్ శంకరప్పకు సూచించారు. ఎస్సీ బాలుర హాస్టల్‌ను తనిఖీ చేశారు. పిల్లలను అడిగి భోజనం, ఇతర సదుపాయాల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల భోజనానికి వండుతున్న బియ్యం తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

తాగునీటి సౌకర్యం కల్పించండి సార్...

● నోడల్ అధికారితో హాస్టల్ విద్యార్థినులు



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న నోడల్ అధికారి

మదనపల్లె టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): హాస్టల్‌లో 100 మందికి పైగా విద్యా ర్థు లున్నాం, ఇక్కడ తాగునీటి సమస్య ఉంది, తీర్చండి సార్ అంటూ ప్రభుత్వ బీసీ బాలికల (జూనియర్, డిగ్రీ కళాశాల) వసతి గృహం విద్యార్థు లు నోడల్ అధికారిని కోరారు. గురువారం రాత్రి నోడల్ అధికారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్ పట్టణంలోని బీసీ ప్రభుత్వ బాలికల వస తి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినుల సమస్యలపై ఆరా తీశారు. తాగునీటి సమస్య ఉందని, చలికాలంలో సోలార్ సిస్టం ద్వారా వేడినీళ్ల ఏర్పాటు చేయాలని విద్యార్థినులు కోరారు. వసతి గృహానికి ప్రహరీ లేకపోవడంతో కొందరు లోపలికి వచ్చేస్తున్నారని వివరించారు. దీనిపై ఈఎస్ మాట్లాడుతూ వసతి గృహంలో సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉన్నాయని ఈఎస్ వెల్లడించారు.

కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా దేవేంద్ర

కలకడ, జూలై 17(ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా బాలయ్యగారిపల్లె కార్యదర్శి దేవేంద్ర ఎన్నికయ్యారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల పరిశీలకుడు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులుగా నందిని, సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శిగా జగన్నాథంరెడ్డి, కోశాధికారిగా శైలజ, మీడియా ప్రతినిధిగా రెడ్డిరాణిని ఎన్నుకున్నారు. సభ్యులుగా మధుమాలిని, హాయేషా, గిరిధర్, వేణు, జయచంద్ర, రవీంద్రనాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అధికారులు, సిబ్బంది అభినందించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కురబలకోట, జూలై 17(ఆంధ్రజ్యోతి): పేకాడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు ముదివేడు ఎస్ఐ దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం జంగావారిపల్లె వద్ద పేకాడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడులు నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.13,870ను స్వాధీనం చేసుకున్నారు.

వేలం ద్వారా ఆలయానికి రూ.47 వేలు ఆదాయం

నిమ్మనపల్లి, జూలై 17(ఆంధ్రజ్యోతి): కురవపల్లిలోని పాలేటమ్మ దేవాలయం భూముల వేలంలో ఏడాదికి రూ.47వేలు ఆదాయం చేకూరినట్లు ఈఓ రమణ తెలిపారు. గురవారం స్థానిక పాలేటమ్మ ఆలయంలో ఎండోమెంట్ అధికారులు సర్వే నెంబర్లు 184 ఎ, 361 ఎ, 585 ఎలోని ఐదెకరాల 35సెంట్ల భూమిని కౌలు చేసుకునేందుకు వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో రైతు శ్రీనివాసులు 184 ఎలోని నాలుగెకరాల 20సెంట్ల భూమని వేలంలో అత్యధికంగా రూ43వేలకు దక్కించుకున్నారు. మిగిలిన భూమిని ఇతర రైతులు దక్కించుకున్నారు. ఈఓ మాట్లాడుతూ మూడేళ్లకు లీజుకు ఇచ్చినట్లు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ రవికుమార్, దేవాదాయ శాఖ మాజీ చైర్మెన్ సునీల్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభలు జయప్రదం చేయండి

ములకలచెరువు, జూలై 17(ఆంధ్రజ్యోతి): ములకలచెరువు, బి.కొత్తకోటల్లో జరిగే సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు టి.కృష్ణప్ప పిలుపు నిచ్చారు. స్థానిక ఆర్టీసీ బస్టాండులో గురువారం మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. 25వతేదీన ములకలచెరువులో మహాసభ, ఆగస్టు 3న బి.కొత్తకోటలో మహాసభలు జరుగుతాయన్నారు. సీపీఐ మండల కార్యదర్శి అంజనప్ప, నేతలు నిజాముద్దీన్, వేమనారాయణ, సుబ్బన్న, యల్లప్ప, శంకరప్ప, శంకరమ్మ పాల్గొన్నారు.

విధుల్లో చేరిన సబ్ రిజిస్ట్రారు

కలికిరి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కలికిరి సబ్ రిజిస్ట్రారు పార్థసారథి గురువారం విధుల్లో చేరారు. గత నెల 27వ తేదీ నుంచి సెలవులో వెళ్లిన ఆయన 20 రోజుల అనంతరం కార్యాలయానికి హాజరై విధులు నిర్వహించారు. సబ్ రిజిస్ట్రారు అక్రమార్జనలు, డాక్యుమెంట్ రైటర్లతో మూకుమ్మడిగా తలెత్తిన విభేదాల నేపథ్యంలో ఆంధ్రజ్యోతిలో కథనం రావడంతో ఆయన సెలవుపై వెళ్లారు. ఇదిలా వుండగా సబ్ రిజిస్ట్రారు వ్యవహారాలు, అక్రమ రిజిస్ట్రేషన్లు తదితర ఆరోపణలతో డాక్యుమెంటు రైటర్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందజేశారు. విచారణ జరగాల్సి వుండగా విధులకు హాజరవడం చర్చనీయాంశమైంది.

పోలీసుల అదుపులో ఇద్దరు దొంగలు?

పీలేరు రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పశువులు, గొర్రెల చోరీలకు పాల్పడిన ఇద్దరు దొంగలను పోలీసులు అదుపు లోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. మండలంలో పశువులు, గొర్రెలు, మేకలు చోరీకి గురవడంతో ఎట్టకేలకు రెండు రోజుల కిందట కేవీపల్లె మండలం గర్నిమిట్ట వద్ద స్థానికులు ఇద్దరిని పోలీసులకు అప్పగించారు. దొంగలను అదుపులోకి తీసుకుని చోరీలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.

పారదర్శకంగా రీ వెరిఫికేషన్

తంబళ్లపల్లె, జూలై 17(ఆంధ్రజ్యోతి): పింఛనుదారుల సదరం సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా చేస్తున్నట్లు వైద్యుడు జ్ఞానేశ్వర్ తెలిపారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో సదరం సర్టిఫికెట్లను పునఃపరిశీలన చేశారు. గురువారం 50 మంది పింఛనుదారుల సర్టిఫికెట్లను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ నివేదికను ప్రభుత్వానికి పంపుతామన్నారు.